16-2-51

THE ANDHRA PATRIKA, MADRAS.



అరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

300 247

6

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ పీడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతిగారిచే గుణింపబడినది.
ఈ సంవత్సరం పంచాంగంలో చాంద్రమాన, దృక్సిద్ధాంతాలప్రకారం గుణింపబడిన రెండుపద్ధతుల తిథి, నక్షత్రాదులు వేర్వేరుగా చూపబడినవి.
* కొత్త పంచాంగాలు సిద్ధమౌతున్నవి *
100 పుటలు. ప్రతి 1-కి 0-4-0. 100-కి 16-0-0. 1000-కి 150-0-0
రైలుఖర్చులు ప్రత్యేకం. 1000 కాపీలు ఒకేదఫా కొనువారి చిరునామా ముఖపత్రమున ముద్రింపబడును. వివరములకు వ్రాయుండి :
మేనేజరు - ఆంధ్రపత్రిక, మద్రాసు 1.

Regd. No. M. 1118

సంపుటం 37. సంచిక నెం. 314 వికృతి సం॥ మాఘ శు॥ దశమి శుక్రవారం 16—2—1951

విడిపత్రిక వెల 1 అణా.

నేపాలులో నవశక స్థాపనార్థం త్రిభువన మహారాజా తిరుగు ప్రయాణం

ఆగ్నేయాసియా అభివృద్ధి

సలహాసంఘ నిర్విరామ కృషికై కొలంబోలో ఉపసంఘం ఏర్పాటు

కొలంబో, ఫిబ్రవరి 14: దక్షిణ, ఆగ్నేయాసియాల ఆర్థికాభివృద్ధికి ఏర్పడిన కామన్వెల్తు సలహాసంఘం ఈ రోజున అరుదేశాలతో ఒక ఉపసంఘం నియమించింది. సలహాసంఘం కృషిని నిర్విరామంగా కొనసాగించడానికి సెలక్టు కమిటీ వలసిన ఒక వ్యవస్థాస్వరూపం పరిశీలించే నిమిత్తం ఈ ఉపసంఘం నియమించడమైనది.

కొలంబో ప్రణాళిక కార్యాచరణకు అవసరమైన నవసీకరణ సమస్య పరిశీలనానంతరం అట్టి వ్యవస్థ స్థాపించే విషయంపై చర్చించాలని ప్రతినిధులు కోరారు.

కొలంబోలో ఏదారకమైన కార్యాలయం స్థాపించవలసిన అవసరంపై ప్రతినిధులందరికీ ఏకాభిప్రాయం కుదిరింది. ఆ కార్యాలయంలో ఇద్దరు, ముగ్గురు అధికారులకన్న ఎక్కువ మంది ఉండకూడదని కూడా వారు అంగీకరించారు.

సలహాసంఘం నియమించిన ఉపసంఘం నేటి అర్ధరాత్రం సమావేశమై తనపని ముగించినదనీ, రేపు నివేదిక సమర్పిస్తుందనీ మనమనుకున్నది.

భారతప్రతినిధి శ్రీ పి. సి. భట్టాచార్య, బ్రిటను ప్రతినిధి ఎమ్. టి. ఫెట్, అమెరికా ప్రతినిధి డి. డి. కాన్నెలీ, పాకిస్తాన్ ప్రతినిధి మహమ్మద్ హమీద్, ఆస్ట్రేలియా ప్రతినిధి ఎ. ఎ. ఫ్రాస్టర్‌లీ, సింహళ ప్రతినిధి ఆర్. కుమారతుంగ ఆ ఉపసంఘంలో సభ్యులు.

సంఘం సెలక్టు కమిటీ సాంకేతిక సమా

(2-వ పేజీ చూడుడు)

'తెలంగాణాలో సైనిక పాలనవార్త అసత్యం'

హైదరాబాదు, ఫిబ్రవరి 14: ఇవాళ ఇక్కడ జారీ అయిన ఒక పత్రికా ప్రకటనలో, "తెలంగాణా జిల్లాలను మిలిటరీ పరిపాలనలోకి తీసుకువచ్చే విషయమై ఇండియా ప్రభుత్వంవారు సమాలోచన చేస్తున్నారన్నవార్త పట్టి నిరాధారమయిందని హైదరాబాదు ప్రభుత్వంవారు పెల్లడించారు.

"అట్టి ఉద్దేశ్యమేదీ విచారణలో లే"దనికూడా ఆ ప్రకటనలో ఉంది.

'ప్రపంచ రాజ్యాల చేత సమితి ఆయుధ విసర్జన చేయించగలదు'

ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ ఆశాభావం

లేక్‌సక్సస్, ఫిబ్రవరి 14: "ప్రపంచ పరిస్థితులు ప్రస్తుతం చాల నిరాశాజనకంగా, అపాయకరంగా ఉన్నవి. అయినప్పటికీ అంతిమంగా ప్రపంచ దేశాలు ఆయుధాలు విసర్జించేటట్లు ఐక్యరాజ్య సమితి చేయగలదు" అని సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ ఈ రోజున చెప్పారు.

ఐక్యరాజ్య సమితి పరమాణుశక్తి సంఘాన్ని, సాధారణ యుద్ధ పరికరాల సంఘాన్ని ఐక్యం చేయడానికి ఉన్న అవకాశాలు పరిశీలించే నిమిత్తం భద్రతామండలిలోని 11 సభ్య దేశాలు, కెనడా నేడు సమావేశమైనవి.

ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ట్రిగ్వీలీ ఇంకా యిలా చెప్పారు:

"క్రమంగా ఆయుధాలు విసర్జించే విషయంపై అంగీకారం కుదిరినట్లయితే రాజకీయ రంగంలో తీవ్రత అంతరిస్తుంది. సభ్యదేశాలు

(2 వ పేజి చూడుడు)

ఢిల్లీ విమానాశ్రయంవద్ద నెహ్రూ, రాజాజీ, రాజేన్ బాబుల వీడ్కోలు

భారత రాజధానిలో మూడు నెలల ప్రవాసజీవితానికి శుభాంతం: రాజ్యభ్రష్టులైన రాజుల చరిత్రలో అపూర్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: నేపాల్ మహారాజు త్రిభువన వీరవిక్రమ షాదేవ్ ఈరోజున ఢిల్లీనుండి భారత విమానబలానికి చెందిన ప్రత్యేక విమానంలో ఖట్మండుకు బయలుదేరారు. మహారాజుతోకూడా ఆయన రాణులు ఇరువురు, ముగ్గురు కుమారులు, ఇరువురు కుమార్తెలు, ఇరువురు కోడళ్ళు, ఒక మనుమడు వెళ్లారు.

త్రిభువన మహారాజు నేటి అపరాహ్ణం ఖాట్మాండు చేరుకుంటారు. దేశం విడిచిపోయినప్పటికీ, ప్రజల కోరికపై స్వదేశానికి తిరిగి వెళ్ళిన కొలదిమంది అదృష్టవంతులైన రాజులలో ఆయన ఒకరు.

నేపాల్ ఒక శతాబ్దానికి పైగా కొలది మంది రాణాల పరిపాలనక్రింద ఉన్న దేశం. అతి ప్రాచీనమైన ఈ హిందూ రాజ్యంలో ప్రజాస్వామిక యుగాన్ని ప్రవేశపెడుతూ, ఈ వారాంతంలో నేపాల్ మహారాజు ఒక ప్రకటన చేయనున్నారు.

త్రిభువన మహారాజుకు, ఆయన తోడి వారికి పాలమ్ విమానాశ్రయంవద్ద వీడ్కోలు నిచ్చిన వారిలో భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ప్రధానమంత్రి పండిత జవాహర్‌లాల్ నెహ్రూ, దేశంగ శాఖామంత్రి శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు, ఇతర కేంద్ర మంత్రులు ఉన్నత ప్రభుత్వాధికారులు ఉన్నారు. ఢిల్లీలోని విదేశాల ప్రతినిధులందరు నేడు పాలమ్ విమానాశ్రయంవద్ద హాజరైనారు. మహారాజు ఖాట్మాండునుండి నవంబరు 11 వ తేదిని ఢిల్లీ చేరుకున్నప్పుడు సరిగా దీనికి భిన్నంగా జరిగింది. ఈ రోజున ఢిల్లీలోని బ్రిటిష్ హైకమిషనరు, అమెరికా, ఫ్రాన్సు, నేపాల్, రాయబారులు మహారాజుకు వీడ్కోలు నిచ్చారు.

త్రిభువన మహారాజు సరిగా 10-45 గంటలకు విమానాశ్రయం చేరుకున్నారు. భారత ప్రధాని పండిత నెహ్రూ ప్రభుత్వ ప్రొటోకాల్ శాఖాధిపతి మహారాజుకు స్వాగతమిచ్చి వారిని కేంద్ర మంత్రులకు, విదేశాల ప్రతినిధు

(2-వ పేజీ చూడుడు)

ఇజ్రేల్ ప్రభుత్వ రాజీనామా

జరూసలెం, ఫిబ్రవరి 14: ఇజ్రేల్ ప్రభుత్వంమీద వచ్చిన విశ్వాసరాహిత్యతీర్మానం పార్లమెంటులో నెగ్గిన కారణంగా, ఆ ప్రభుత్వం నేడు రాజీనామా చేసింది.

మత విద్యాబోధన విషయంలో ప్రభుత్వ విధానాన్ని పురస్కరించుకొని ఈ అవిశ్వాసం వెల్లడించబడింది.

'ఇండియా, పాకిస్తాన్‌లలో కమ్యూనిజమ్‌వ్యాప్తికి అధికావకాశాలుఉన్నవి'

ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ భయం

కాన్‌బెర్రా, ఫిబ్రవరి 14: "ఇండియా, పాకిస్తాన్‌లలో ప్రజాజీవితి ప్రమాణం చాల తక్కువగా ఉన్నది. అందువల్ల ఈ రెండు దేశాలలోను కమ్యూనిజమ్ వ్యాపించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నవని నా అభిప్రాయం," అని ఆస్ట్రేలియా ప్రధానమంత్రి రాబర్టు మెంజీస్ నేడు ప్రకటించారు.

బ్రిటన్‌నుండి తిరిగివచ్చిన తరువాత మొదటిపార్యాయం పత్రికావిలేఖరులతో జరిపిన గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన ఇలా చెప్పారు: "ఆ దేశాల ప్రభుత్వాలు ప్రతిఘటించినప్పటికీ అక్కడ కమ్యూనిజమ్ వ్యాపించగలదు.

"ప్రస్తుతప్రపంచపరిస్థితులలో ఆస్ట్రేలియా చుట్టూ కమ్యూనిస్టు దేశాలు ఉండడం మనకు వాంఛనీయం కాదు.

"ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సంఘర్షణ మహాపద్దాయకంగా పరిణమించగలదు. ఆ సంఘర్షణవల్ల మొదట మనకు నష్టం సంభవిస్తుంది. మన స్వాతంత్ర్యాన్ని మనమే రక్షించుకొనవలెను. ఇందుకు బలిష్ఠమైన ఇతర దేశాల తోడ్పాటు అవసరం.

"కాశ్మీరు సమస్య పరిష్కారం మనకు అత్యంత ప్రధానమైనది. ఈ దృక్పథంతోనే ఆ సమస్య పరిష్కారానికిఉన్న మార్గాలు అన్వేషించే నిమిత్తం కామన్వెల్తు ప్రధానుల సమావేశం సమయంలో లండన్‌లో చర్చలు జరిపాము. ఆ చర్చల పర్యవసానంగా ఇండియా, పాకిస్తాన్‌ల వైఖరి సుస్పష్టంగా అవగతం చేసుకొనడం సంభవించింది. తత్ఫలితంగా కాశ్మీరు సమస్య అపరిష్కృతంగా ఉండిపోయిందనే నిరాశ కూడా నాకులేదు.

"కాశ్మీరుసమస్య పరిష్కరించే నిమిత్తం చేయగలిగినదంతా చేయడానికి కామన్వెల్తు రాజ్యాలు సంసిద్ధంగా ఉన్నవి. లండన్ చర్చల ఫలితంగా కామన్వెల్తు ప్రతిష్ఠ కూడా ఇనుమడించింది.

టెక్స్‌టయిల్ కంట్రోలు సంఘం

కలకత్తా, ఫిబ్రవరి 14: టెక్స్‌టయిల్ కంట్రోలు సంఘపు మరు సమావేశం బొంబాయిలో 22 తేదీనాడు జరుగనున్నదని ఇవాళ ఇక్కడ తెలియవచ్చింది.



బ్రిటిష్ రక్షణ పథకం

నిర్వహించే శక్తి అట్లీ ప్రభుత్వానికి లేదని కామన్స్‌లో చర్చిల్ అభిశంసన

లండన్, ఫిబ్రవరి 14 : కన్సర్వేటివ్ నాయకుడు చర్చిల్ నేడు అకస్మాత్తుగా లేబర్ ప్రభుత్వం మీద దక్కవాటుగా దెబ్బతీసే ప్రయత్నం చేశారు. 478 కోట్ల పౌన్ల ఖర్చుతో రక్షణ పథకాన్ని కొనసాగించాలని లేబర్ ప్రభుత్వం వేసిన పథకంతో తాను ఏకీభవిస్తున్నాననీ, అయితే ఆ పథకాన్ని కొనసాగించేశక్తి లేబర్ ప్రభుత్వానికి లేదని తాను అభిప్రాయపడుతున్నాననీ ఆయన నేడు కామన్స్‌లో ఒక 'సవరణ' తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఒకవిధంగా విశ్వాసరాహిత్య తీర్మానమేనని చెప్పదగ్గ ఈ తీర్మానం రేపు పార్లమెంటులో నెగ్గితే లేబర్‌పార్టీ ప్రభుత్వం రాజీనామా పెట్టవలసి వస్తుంది. సోషలిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టటానికి ఒక్క వారంలోపుగా కన్సర్వేటివ్‌లు చేస్తున్న మూడో ప్రయత్నం ఇది. అయితే ఈ తీర్మానకూడా లేబర్‌పార్టీ గెలవవచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు.

టాంకుల, విమానాల ఉత్పత్తి

రక్షణపథకం మీద నేడు కామన్స్‌లో రెండురోజుల చర్చ ప్రారంభమైనది. రక్షణ మంత్రి షిన్‌వెల్ చర్చను ప్రారంభిస్తూ, బ్రిటన్ రెండు కొత్తటాంకు ఫాక్టరీలను నిర్మిస్తున్నదనీ, సరికొత్తరకం జెట్‌విమాన ఇంజన్లను తయారు చేయటానికి కొత్త పథకాలు వేస్తున్నదనీ వెల్లడించారు.

సైన్యంలో వలస ప్రజలు

సాయుధ బలాలని పెంచేనిమిత్తం వలస దేశాల జనాభాను ఎక్కువగా వినియోగించే విషయమై బ్రిటన్ ఆలోచిస్తున్నదనికూడా ఆయన వెల్లడించారు.

"కొన్ని నెలలనుంచీ యుద్ధ ప్రమాదము ఎక్కువయినది. మూడోయుద్ధం అనివార్యమని మాత్రం అనుకోను. జర్మనీలో ఉన్న సైనిక డివిజన్ల సంఖ్య మూడింటి నుంచి నాలుగింటికి పెంచబడుతుంది. 2 కొత్తటాంకు ఫాక్టరీలు, జెట్‌విమాన ఇంజన్ కర్మాగారాలూ నెలకొల్పబడతవి. బ్రిటన్ కనిపెట్టిన 'సెంచరియన్' టాంక్‌సేన లన్నిటికీ సప్లయి అవుతుంది.

విమానదళం రెట్టింపు చేయబడుతుంది. ఫైటర్ దళాలన్నిటికీ ఇప్పుడు జెట్ ఇంజనులే అమర్చబడ్డవి. బాంబర్లకు కూడా ఇవి అమర్చబడతవి. సబ్మరీన్‌ల, మందుగనుల నిర్మాణాన్ని ఎదుర్కొనటానికి తగినట్లుగా కొత్తపథకాలం నిర్మించబడుతుంది. 1952 ఏప్రిల్ నాటికి మన సాయుధబలాల సంఖ్య 9 లక్షలుండుంది.

నావార్, ఎగిరే బాంబులు మొదలైన విషయాల్లో అభివృద్ధి సాధించబడినది.

పశ్చిమప్రాచ్యంలో సన్నాహాలు

పశ్చిమప్రాచ్యంలో మన బలాన్ని పెంచవలసి వచ్చింది. అందుకోసం అప్పటికన్నా విమానదళాలు యేర్పాటైనవికూడా.

కొరియాలో కమ్యూనిస్టులు గెలిస్తే బెర్లిన్‌లో కానీ, పశ్చిమ జర్మనీలో కానీ వారు దబ్బతీయవచ్చును. అట్లాంటిక్ ఒప్పందం క్రింద కెనడా హాలెండుకు ఒక డివిజన్ సైన్యానికి కావలసిన ఆయుధసామగ్రిని సప్లయి చేస్తుంది. బెల్జియముకు సెయ్యబోతున్నది. కామన్వెల్త్ దేశాల బలాలుకూడా పరస్పరం పూర్తిగా సహకరిస్తున్నవి.

యుద్ధ మంత్రి స్ట్రేచీ మాట్లాడుతూ బ్రిటన్ ఏర్పరిచే 10 డివిజన్ల సైన్యంలో 4 1/3 డివిజన్లు జర్మనీలో, అంతే మిగిలినప్రాంతాల్లో, మిగిలిన 1 1/3 డివిజన్ల సైన్యం స్వదేశంలోనూ ఉంచబడుతుందని వెల్లడించారు.

కొరియా యుద్ధంలో చైనా పాత్ర పట్ల కొందరు లేబర్ సభ్యులు లేబుచ్చిన నైరాశ్యాన్ని కన్సర్వేటివ్‌లు విమర్శించారు.

బ్రిటనులో యుద్ధావసరాల నిల్వకు అదనపు వ్యయం

లండన్, ఫిబ్రవరి 14 : యుద్ధావసరాలకు అవసరమైన వస్తువులను నిల్వవుంచేందుకు గాను బ్రిటన్ మామూలుకన్నా మరో ఒక కోటి 6 లక్షల పౌనులు ఎక్కువ ఖర్చుపెట్టవలసి వస్తున్నది.

ఈవిషయాన్ని నేడు ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడిచేసింది.

రిపబ్లికన్ సభ్యుల ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 14 : తమ ఆర్థికస్థితిని తాము చక్కదిద్దుకోటానికి పశ్చిమ యూరప్ దేశాలు తగినంతగా స్వయంకృషి చేయకపోయినట్లయితే, అమెరికా ఇకముందు వాటికి ఆర్థికంగా ఏ సహాయమూ చెయ్యకూడదని చెబుతూ అమెరికా దిగువ సభలోని రిపబ్లికన్ సభ్యులు 100 మంది ఈ వేళ సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనను లారెన్సు స్మిత్తూ మరో అయిదుగురు రిపబ్లికన్లు కలిసి దిగువసభలో దర్పకు ప్రతిపాదిస్తారు. ప్రకటనలోని తీక్ష్ణ అంశాలివి :—

ఒకటి. విదేశాంగ విధానాన్ని కాంగ్రెసు ఎట్లా నెరిపితే అట్లా ప్రభుత్వం దిగ్దుకుంటూ రావాలి.

రెండు, అమెరికా శత్రుదాడులకు దుర్బేధ్యంగా వుండే లాగు రక్షణవ్యవస్థను బలపరచాలి.

మూడు, రక్షణకింద తప్పతీర్చిన అన్ని పద్దులకింద వ్యయాన్ని తగ్గించాలి.

నాలుగు, పశ్చిమార్ధ భూగోళమంతటా కట్టుదిట్టమైన రక్షణలు ఏర్పాటుచెయ్యాలి.

ఏలేశ్వరములో మశూచి

ఏలేశ్వరం, ఫిబ్రవరి 11 : ఈ గ్రామములో సుమారు 2 నెలలనుంచి మశూచి వ్యాపించి యున్నది. ఇప్పటికి 6 మంది మరణించినట్లు తెలియుచున్నది. ప్రజలు, అధికారులు నివారక చర్యలు పాటించుచునే యున్నారు. (స్వ. వి.)

పల్నాడు గ్రామంలో పోలీసు కాల్పులు

—(o)—

గాయపడిన ఆరుగురికి గుంటూరులో చికిత్స

గుంటూరు, ఫిబ్రవరి 15 : పల్నాడు తాలూకా కళ్లగుంటలో పోలీసు కాల్పుల వల్ల గాయపడ్డ 6 గురిని ఇక్కడికి తీసుకువచ్చి ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో ఇద్దరు స్త్రీలు. ఈ ఇద్దరిలో ఒకామె కుడిచేతిని తీసివేశారు.

ప్రత్యేక సాయుధపోలీసులు గ్రామకక్షలలో జోక్యం చేసుకొని, తుదకు కాల్పులు జరిపారనీ, అందువల్ల చాలా మంది గాయపడ్డారనీ, ఆస్పత్రిలో కోలుకొంటున్నవారు తెలిపారు.

పోలీసు ఉన్నతోద్యోగులను అడగగా తమకు వివరాలేమీ తెలియవన్నారు.

కలెక్టరు అయ్యదాస్, డి. ఎస్. పి. దనరాజులుగార్లు కళ్లగుంటకు 6 మైళ్లలో గల వెలుదుర్తిలో మకాం చేసివున్నట్లు తెలిసింది. కళ్లగుంట గుంటూరుకు 70 మైళ్లలో వుంది. (స్వ. వి.)

38-వ అక్షాంశరేఖ అధిగమన సమస్య

బ్రిటన్‌లోని అమెరికన్ రాయబారి ప్రకటన

లండన్, ఫిబ్రవరి 14: కొరియాలో 38 వ అక్షాంశాన్ని దాటాలా? వద్దా? అన్న విషయాన్ని తేల్చవలసింది ఐక్యరాజ్య సమితియే నని బ్రిటన్‌లోని అమెరికన్ రాయబారి నేడిచ్చట చెప్పారు.

ఈవిషయంలో అమెరికాకు గాని, బ్రిటనుకుగాని ఎట్టి ప్రమేయమూ లేదని, అన్నట వ్యవహారం అంతా సమితి పర్యవేక్షణ క్రింద జరుగుతున్నదని ఆయన స్పష్టం చేశారు.

అమెరికా విదేశాంగ కార్యదర్శి అభిప్రాయం

వాషింగటను, ఫిబ్రవరి 14: కొరియాలోని అమెరికనుసేనలు 38 అక్షాంశరేఖను దాటునో లేదో ఆవిషయమై నేనిప్పుడేమియు వ్యాఖ్యానించి చెప్పదలచుకోలేదని అమెరికా విదేశాంగ కార్యదర్శియగు డీన్ ఎచిసన్‌గారు నేడు చెప్పిరి. ఇప్పుడు కొరియాలో జరుగుచున్న యుద్ధవ్యవహారములకు ఆటంకములను, చిక్కులను కల్పించురీతిగా ఆవిషయములను గూర్చి నేను చర్చింపదలచుటలేదని చెప్పిరి.

12 ఆసియారాజ్యాల కృషి

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 14: అఫ్ఘనిస్థాను, ఈజిప్టు, బర్మా, ఇండియా, ఇండోనీషియా, పర్షియా, ఇరాక్, లెబనాన్, పాకిస్థాను, సౌదీఅరేబియా, సిరియా, యేమెన్ లను 12 ఆసియా రాజ్యాల ప్రతినిధులు కొరియా యుద్ధసమస్యను సౌమ్యంగా శాంతముగా పరిష్కారము చేయవలెనని ఇదివరలో కృషి చేసియుండిరి. కొరియాయుద్ధ పరిష్కారము కొరకై కమ్యూనిస్టు నైనా ప్రభుత్వముతో సరాసరి రాయబారములను జరపవలెనని అయిక్యరాజ్యసమితి కార్యాలయమునకు వచ్చి తమకోరికను విన్నవించిరి. ఆ విధంగా సౌమ్య సంప్రతింపులద్వారా పరిష్కారము చేయుటకై తాము ఇంకా కృషిచేయుదుమని, తద్వారా దూరప్రాచ్య సమస్యలన్నింటిని సౌమ్యంగా పరిష్కరించుటకు ప్రయత్నించెదమనియు తెలియజేసిరి.

కృష్ణాజిల్లా కురుమద్దాలి గ్రామంలో శ్రీ రామ అవధూతమహర్షి అమ్మ సమాధిమీద దేవీ విగ్రహం ప్రతిష్ఠ 19 తేదీ ఉదయం జరుపను.

పార్లమెంటు కాంగ్రెసు పార్టీ ఉపనాయకునిగా ఆజాద్ ఏకగ్రీవ ఎన్నిక

కార్యవర్గసభ్యులుగా వెంకట్రావు, అనంతశయనం, ఎన్. జి. రంగా గారల ఎన్నిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 : కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీవారు నేడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌గారిని, శ్రీ॥ శే॥ సర్దార్ పటేలుస్థానే తమ ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవముగా నెన్నుకొనిరి.

ఈ ఎన్నిక విషయమై కొన్నాళ్ళుగా రాజధాని నగరములో శ్రద్ధాసక్తులు మిక్కుటముగా నుండెను. హోంశాఖామంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు పార్టీ ఉపాధ్యక్ష పదవికి మౌలానా ఆజాద్‌గారిపేరు సూచించినప్పుడు సభ్యులు హర్షధ్వనులు గావించి ఏకగ్రీవముగా, పోటీలేకుండా వారిని ఆ స్థానమునకు ఎన్నుకొనిరి. పండిత నెహ్రూగారు యిక ముందు గూడ పార్టీనాయకులుగా నుందురు. శ్రీ సత్యనారాయణ సిన్హాగారు ప్రధాన సమావేశకర్తగా తిరిగి ఎన్నికయైరి.

ఇదివరలో వలెగాక ఈ సంవత్సరము ఇతర కార్యకర్తల ఎన్నిక సభ్యుల స్వేచ్ఛా నిర్ణయమునకు వదలివేయబడెను. పండిత లోకూర్ దాస్ భార్గవా, శ్రీ టి. ఎన్. సింగ్ శ్రీ రాజాబహద్దూర్ గారలు అధిక వోట్లతో కార్యదర్శులుగా ఎన్నికయైరి. శ్రీ అలగేశన్, శ్రీమతి రేణుకాగారలు పోటీచేసి ఓడిపోయిరి. శ్రీ యు. ఎస్. మాలవ్యా, శ్రీ డి. పి. బారువా. శ్రీ సీతారామ జాజూ, డా॥ చన్నారెడ్డిగారలు సమావేశకర్తలుగా నెన్నికయైరి. శ్రీ రామనాథ్ గోయెంకాగారు ఆడిటర్‌గా ఏకగ్రీవముగా ఎన్నికయైరి. శ్రీ ప్రభుదయాల్ గారు కోశాధికారిగా ఎన్నికయైరి.

కార్యవర్గసుందలి 15 స్థానములకు 40 మంది పోటీ చేసిరి. ఈ క్రింద పేర్కొన్న సభ్యులు కార్యవర్గమునకు ఎన్నికయైరి. శ్రీ జగజీవన్‌రామ్, శ్రీమతి సుచేతా కృపలానీ శ్రీ అనంతశయనం అయ్యంగారు, షేక్ మహమ్మద్ అబ్దుల్లా, శ్రీ హరికృష్ణమెహతాబ్, శ్రీ మహావీరత్యాగి, శ్రీ కళా వెంకట్రావు, డా॥ బి. వి. కేస్కర్, ప్రో॥ ఎన్. జి. రంగా, శ్రీ చిపిన్ బేహారీవర్మ, శ్రీమతి రేణుకారే, శ్రీ మోహన్‌లాల్ గౌతమ్, శ్రీ కె. హనుమంతయ్య, శ్రీ హరిహరనాథశాస్త్రి, జ్ఞాని గురుముఖసింగ్ ముసాఫిర్ గారలు.

భారతీయ నౌకా శాఖకు కొత్త సర్వసేనాని

రియర్ అడ్మిరల్ పిజే నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: వచ్చే అక్టోబరు నుంచి వైస్ అడ్మిరల్ హర్ ఎస్వీగ్రు పాకిస్థానే భారతీయ నౌకా దళానికి సర్వసేనానిగా రియర్ అడ్మిరల్ పి. టి. ఎమ్. పిజేను నియమించనుంది అవ్వనుందని భారత ప్రభుత్వం ఈ వేళ ప్రకటించింది. పిజే బ్రిటిష్ నౌకాశాఖలో పనిచేస్తున్నారు; భారత ప్రభుత్వం కోరికపై ఈయనను కొంత కాలంవరకు భారతీయ నౌకాశాఖలో పనిచేయనివ్వడానికి బ్రిటిషు ప్రభుత్వం సమ్మతించింది.

వాన్నూ నగరంపై కమ్యూనిస్ట్ దాడి

చిప్యాంగ్ పైకూడా దాడి

టోకియో, ఫిబ్రవరి 15: వాన్‌జూనగర ప్రాకారాలను నేడు కమ్యూనిస్టుసేనలు వచ్చి తాకుతున్నాయి. రాత్రిఅంతా చైనా సేనలు ఈనగరంమీద తీవ్రమైన దాడులను ఎత్తడానికి ప్రయత్నించాయిగాని, ఈనగరం ఇంకా సమితి సేనల చేతుల్లోనే వుంది.

చిప్యాంగ్ మీద గూడా కమ్యూనిస్టులు తీవ్రమైన దాడులు చేస్తున్నారు గాని, సమితి సేనలు వారిని పరాభూతం చేస్తున్నాయి.

వాన్జూ-యోజూ - చిప్యాంగ్‌ల ప్రాంతం అతి ముఖ్యమైన కీలకప్రాంతం. కమ్యూనిస్టులు ఈప్రాంతాన్ని ఆక్రమించుకునే ఉద్దేశంతో వీటిని చుట్టుముట్టారన్న మాటే గాని అవి పడిపోతాయన్న భయం అనవసరమని అమెరికన్ 10 వ కోరు తాలూకు ఉద్యోగులు పేర్కొంటున్నారు.

వాన్జూవద్ద రాత్రి ప్రచండమైన యుద్ధం రేగి, ఈ సందర్భంలో బయలుదేరిన అగ్నిజ్వాలలతో ఆరాత్రి పగలైంది. అర్ధరాత్రివేళకు సమితిసేనలు కమ్యూనిస్టులను వెనక్కు నెట్టాయి. ఉదయం కాగానే నగరానికి ఉత్తరంగా యుద్ధం ప్రారంభమైంది.

నేవూల్ ప్రాంతంలో రెండుచోట్ల కమ్యూనిస్టులు బోట్లలో హన్‌నదిని దాటారుగాని, తిరిగి వెనక్కి నెట్టబడినారు.

కొరియాలో దురాక్రమణకుదిగిన అమెరికా సైన్యాలను, శాంతియుత పరిష్కారానికి అంగీకరించని ఇతర దేశాల సైన్యాలను కొరియా పీపుల్సు సైన్యాలు, చైనా వాలంటీరు బలాలు పూర్తిగా ఓడించగలవని చైనా ఉపవిదేశాంగమంత్రి జనరల్ వూ నేడు ప్రకటించారు.

జప్పుల్లా-ట్రూమన్ సంభాషణలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 14 : పాకిస్థాన్ విదేశాంగమంత్రియైన సర్ యం. జఫ్రుల్లాఖాన్ నేడు 'వైట్‌హౌస్'లో అధ్యక్షుడు ట్రూమనును కలుసుకొని, అంతర్జాతీయ పరిస్థితిని గురించి, చర్చించారు.

ఆ సందర్భంలో ఆయన ట్రూమనుకు కొరాన్ ఇంగ్లీషు భాషాంతరీకరణ రెండవ సంపుటపుప్రతిని బహుమతిగా యిచ్చారు.

క్రిందటేడు 'వైట్‌హౌస్'కు వచ్చి వెళ్లిన తర్వాత దీని ప్రథమ సంపుటాన్ని అధ్యక్షుడు ట్రూమనుకు తానిచ్చియుండినట్లు సర్ జఫ్రుల్లా చెప్పారు.

"మా ఉభయదేశాలకూ సంబంధించి, అంతర్జాతీయ పరిస్థితికి అనుగుణంగా ఉభయులకూ ప్రయోజనకరమైనట్టి విషయాలను గురించి మేము చర్చించుకొన్నాము." అన్నారు.

'కంట్రోళ్లు చెడ్డవే; వాటిని ఎంత త్వరగా వదిలిస్తే అంత మంచిది'

ఆహార సలహా సంఘ సమావేశంలో ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారి ప్రసంగం

మదరాసు, ఫిబ్రవరి 15 : "కంట్రోళ్లు చెడ్డవే. వాటిని ఎంత త్వరగా వదిలించుకుంటే అంతమంచిది. అందుకనే ముందు పల్లెప్రాంతములలో పాలాలు లేనివారికి ఆహారము అందించుటకు తగు కాపుదలతో రేషనింగ్ రద్దుచేయదలచుకున్నాము. అంతా సవ్యంగా నడిచిపోదు. కష్టాలు రాకతప్పవు. ప్రతి ప్రాంతములోను సంగతి సందర్భములు గమనించిన్నీ, సమయానుకూలముగ ఆహారము దిగుమతిచేసిన్నీ, ఇతర మార్గములలోను తగుచర్య గైకొనవలెను. అందరి సహకారము లేనిదే ఇది సఫలము కాదు," అని ముఖ్యమంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామి రాజా నేడు రాష్ట్ర ఆహార సలహాసంఘ సభ్యులకు స్వాగత మిచ్చుచూ నుడివిరి.

నేడు ముఖ్యమంత్రి అధ్యక్షతను జరుగుచున్న రాష్ట్ర ఆహారసలహాసంఘ పంచమ సమావేశమునకు పలువురు సభ్యులు, ఆహార మంత్రి శ్రీ రోస్ విక్టోరియా, ఆహారశాఖ కార్యదర్శి హాజరైరి.

ముఖ్యమంత్రి స్వాగతోపన్యాసములో ఇంకనూ ఇట్లు చెప్పిరి:-

మనమెంత కృషిచేసినా పరిష్కారము కాకుండా వుంటున్న రాష్ట్రంలో ఆహార కొరత సమస్యగురించి చర్చించుటకు సమావేశమయినాము. గత సమావేశములో అప్పట్లో పరిస్థితులనుబట్టి రాష్ట్ర ఆహారస్థితిని చర్చించియున్నాము. అప్పట్లో కొలమానము బాగుండి పరిస్థితి బాగుపడగలదని ఆశించియున్నాము. మీ సహాయాలు ఎంతయో సహాయమయినవి. సాధ్యమైనంతవరకు అమలు జరిపితిమి. సూచనలపై తీసుకొనిన చర్యలుగురించిన నివేదిక మీకు అందజేసియున్నాము. 1950 లో ఆహారస్థితి ఎంతో ఆందోళనకరముగయున్నదీ, ప్రభుత్వమువారెంత కృషిచేసియున్నదీ పల్లెప్రాంతములో రేషనింగ్ భగ్నముకాకుండా చేయలేకపోయినదీ గత సమావేశములో సభ్యులకు విశదపరచియున్నాము. వరసగా నాల్గవ సంవత్సరముకూడ ప్రకృతి వ్యతిరేక మవుతుందని అనుకొనలేదు. వరసగా నాలుగు సంవత్సరములు అనావృష్టివల్ల ఉత్పత్తి బాగా దెబ్బతినెను, వర్షాధార ప్రాంతములలో ఆహార కొరతేగాక నిరుద్యోగులకు ఉద్యోగము చూపించవలసి వచ్చింది. దీనికి తోడుగ సరుకు సేకరించి దిగుమతి చేయుటకు భారత ప్రభుత్వమునకు కష్టమైనది. ఇది అంతర్జాతీయ సమస్యతో ముడిపడింది. తత్ఫలితముగ దేశమంతటా రేషన్ ప్రమాణమును 12 ఔన్సుల నుండి 9 ఔన్సులకు తగ్గించ వలసి వచ్చెను. ఈ విధముగ 1951 సంవత్సరము నిజానికి కడుగ ఆరంభమైనది. పల్లెప్రాంతములలో రేషనింగ్ రద్దుచేసి, తీవ్రసేకరణను నిలిపి వేసిన పరిస్థితి బాగుపడగలదని గత సమావేశములో పలువురు సూచించి యుండిరి. ఉత్పత్తిని అధికము చేయవలెనని కూడా అనిరి. పలువురు శాసన సభ్యులు కూడ ఇల్లాటిఅభిప్రాయమే ఇచ్చిరి. కొరవ జిల్లాల నుండి సేకరణలో జబర్దస్తీ ఎక్కువగ యున్నట్లు ప్రభుత్వమునకు విన్నపములు అందినవి. వీని దృష్ట్యా పరిశీలించి కొరవ జిల్లాలలో సేకరణ రేషనింగ్ రద్దు చేసిన గ్రామీణుల బాధ నివారణఅవుతుందని ప్రభుత్వమువారు నిర్ణయమునకు వచ్చిరి.' ఈ విషయమై ఇండియా ప్రభుత్వముతోనూ, కేంద్ర ఆహారమంత్రితోను ముచ్చటించి గ్రామములలో రేషనింగ్ రద్దుకు ఒక సమగ్ర ప్రణాళిక తయారుచేసినారు. ఈ కొత్త స్కీము అన్ని జిల్లాలలో అమలులోనికి వచ్చెను. రేషనింగ్ రద్దు ఫలితమును నిర్ణయించుటకు ఇంకా సమయము రాలేదు. కొన్నిచోట్ల ధరలు పెరిగినవనీ కొన్నిచోట్ల బ్లాక్ మార్కెటు ధరలు తగ్గినవనీ చెపుతున్నారు. రేషనింగ్ రద్దువలన అనుకున్న ఫలితములు వచ్చిందీ లేనిదీ నిర్ణయించుటకు మరికొన్ని నెలలు గడవాలి. గ్రామప్రాంతములలో రేషనింగ్ రద్దు అయిందనీ ప్రజలకు అన్నము పెట్టవలసిన బాధ్యత తప్పలేదని ప్రభుత్వమునకు తెలుసును. ప్రస్తుతము ఒక ప్రక్క ఆహార ధాన్యములను కూడబెట్టుకుంటూ మరొక ప్రక్క ఉత్పత్తిదార్లు కొనివారు చాలమంది వుండెదరు. కనుక ఈ ప్రాధాన్య క్రమములో రిలీఫ్ దృక్కోణములను పెట్టవలెనని మా ఉద్దేశ్యము.

కొరతను, అవసరములను గమనించి రాష్ట్ర ప్రభుత్వము, ఇండియా ప్రభుత్వము వారిని పది లక్షల టన్నుల ఆహారధాన్యములను సప్లయిచేయవలెనని కోరియుండెను. ఇండియా ప్రభుత్వము 4 లక్షల టన్నుల మాత్రము సప్లయిచేయగలమనిరి. సమయము వచ్చిన ప్పుడల్లా 10 లక్షల టన్నులను సప్లయిచేయవలెనని కోరుచునే వుండెదము. అంతవరకూ కొత్త స్కీమును జయప్రదము చేయవలసిన బాధ్యత మనపైనయున్నది. అందుకు మనము ఈక్రింది చర్యలు తీసుకొనవలసియున్నది.

(1) మిగులు జిల్లాలు మిగులు ధాన్యమును సేకరణకు ఇచ్చివేయవలెను.

(2) గ్రామములలో ఆహార ధాన్యములు తరగకుండుటకు చట్టరీత్యా రేషనింగు అమలులోవున్న చోట్లకు గ్రామములనుండి ధాన్యముల రవాణాను శాయశక్తుల అరికట్టవలెను.

(3) కొరవ జిల్లాలలోని వుత్పత్తిదార్లు పొలాలులేనివారికి తమ వద్దనున్న మిగులు ధాన్యమును కంట్రోలుధరకు అందించవలెను.

(4) అనావృష్టి జిల్లాలలో ఆహార ధాన్యముల రవాణా, ధరలమీద అజమాయిషి జాగ్రత్తగ వుండవలెను.

ఈ కొత్త విధాన ఫలితమును తెలుసుకొనుటకు కేంద్రము, ఇతర రాష్ట్రములు ఆదుర్దాగ వున్నవి. ఈ స్కీము ఫలప్రదమైన మదరాసుకు మంచికీర్తి లభించగలదు. అదీగాక ఇది కంట్రోళ్లు రద్దుకు నాందీప్రస్తావన కాగలదు. కనుక, మీకు మాద్వారా ప్రజాసామాన్యమునకు ప్రభుత్వముతో సహకరించి ప్రభుత్వ సంకల్పము జయప్రదమునుటకు తోడ్పడవలసి నదిగా విన్నవించుచున్నాను.

సభ్యుల సూచనలపై ప్రభుత్వనివేదిక

1950 అక్టోబరు 27, 28 తేదీలలో జరిగిన రాష్ట్ర ఆహార సలహాసంఘ సమావేశములో వచ్చిన సూచనలమీద తీసుకొనిన చర్యలను వివరించుచూ మదరాసు ప్రభుత్వము సలహాసంఘ సభ్యులకు ఒక నివేదికను అందజేసిరి.

ప్రమాణముల నిర్ణయము, జబర్దస్తీ సేకరణ నిలుపుదల:- ప్రభుత్వమువారి నూతన విధానము ననుసరించి తీవ్రసేకరణ మిగులు జిల్లాలలోని డెల్టా ప్రాంతములలోను, బాగా కొరవ జిల్లాలైన మలబార్, నీలగిరులలో మాత్రము జరుగుతుంది. ఈజిల్లాలలో కూడ ఉత్పత్తి, రైతు అవసరములు, సేకరణ పూర్వానుభవమును బట్టి ప్రమాణ నిర్ణయము జరుగుతుంది. తీవ్రసేకరణ విధానము క్రిందమినహాయింపులకు తావులేదు. రైతుల అవసరములపోగా మిగిలిన దానినే సేకరించెదరు. సరుకును మరుగుపరచినట్లు అనుమాన మున్నప్పుడే బెదురుగా జబర్దస్తీగ సేకరించెదరు.

ధాన్యం ధరపెంపకము: సేకరణ దరల నిర్ణయము దేశవ్యాపితముగ జరుగవలసినది. ఆహారధాన్యముల ధరలను తగ్గించుటయె భారతప్రభుత్వమువారి విధానముగ యున్నది. ఈసంవత్సరము కూడ నిరుటి ధరలనే అమలు నందుంచుటకు భారతప్రభుత్వము ఈరాష్ట్రమునకుప్రత్యేకముగ అనుమతి ఇచ్చియున్నది. ధరపెంచిన ఖర్చును రాష్ట్ర ఆదాయము నుండి వెచ్చించవలసియుండును. రాష్ట్రప్రభుత్వము ఖర్చుభరించే స్థితిలో లేదు.

భారీప్రాజక్టుల అభివృద్ధి: కృష్ణా, పెన్నా రుప్రాజక్టు గురించి సమగ్రపరిశీలన జరుగుచున్నది. రామపాద సాగరప్రాజక్టు విషయములో ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ కేంద్ర ఇరిగేషన్ బోర్డుకు చెందిన శ్రీఖోస్లాతో సంప్రదించి అంచనాలను సంస్కరించుచున్నారు.

బావుల సబ్సిడీ కొత్తస్కీము: బావుల సబ్సిడీ కొత్తస్కీమును నూతులక్రింద వ్యవసాయము జరిగేప్రాంతములలో 1951-52 లో కూడా అమలునందుంచుట గురించి ప్రభుత్వమువారు పరిశీలించుచున్నారు. త్వరలోనే వుత్తర్వులు జారీకాగలవు.

ఎరువులకు అప్పులు: డెల్టాప్రాంతములలో వరిపంటకు రసాయనిక ఎరువుల సప్లయికి సంబంధించిన ఒక స్కీమును ప్రభుత్వమువారు మంజూరుచేసిరి. మొదట్లో మొదటి పైరుకు మాత్రము ఇవ్వసంకల్పించబడెను. కాని దీనిమీలా తూర్పు, పడమర గోదావరి జిల్లాలో రెండవపంటకు కూడ ఈస్కీము వర్తింపజేసిరి. ఈస్కీముక్రింద రసాయనిక ఎరువుల నిమిత్తం ఒక్కొక్కరికి వడ్డీలేకుండా రు 200/- లవరకు అప్పులు ఇచ్చెదరు. అప్పు మొత్తము పంటకాలములో వసూలు చేయుదురు.

ప్రత్యేక ఆహ్వానంపై సమావేశానికి హాజరైన మైసూరులోని కేంద్ర ఆహార పరిశోధన సంస్థ డైరెక్టరు డా॥ వి. సుబ్రహ్మణ్యంగారు దుంప బియ్యమును తయారుచేసే పద్ధతి దాని ప్రయోజనము గుణములను సభ్యులకు వివరించిరి. సాధారణ బియ్యమునకుగల గుణములే యీ దుంప బియ్యమునకు కూడా కలవని వేరు పెనగ టాపియోకానుండి యీ విధమున తయారయ్యే బియ్యము సామాన్యమునకంటే చౌకగాను పుష్టికరముగాను నుండునని సయితము తెలిపిరి. దానివల్ల ఆహార సమస్య చాలావరకు తీరగలదనిరి.

ఆహార సలహాసంఘ సభ్యులయు, అసెంబ్లీ కాన్సిలు సభ్యులయు సలహా అనుసరించి గ్రామాంతర రేషనింగును రద్దుచేసినందుకు ప్రభుత్వమును సభ్యులు అభినందించిరి. అదవు జిల్లాలందు మునిసిపాలిటీలలో స్టాటూటరీ రేషనింగ్ అమలు పరచే ఆలోచన మానివేయ వలెనని ఒక సభ్యుడు సూచించెను. ప్రభుత్వము జరుపుచున్న పంట మహా సూల్ మిడింపులు పరిధైన ఆధారప్రమాణముగల నికరమైన లెక్కలుగా లేవనియు, సందేహాస్పదముగా నున్నవనియు, ఆహారోత్పత్తి లెక్కలను తేల్చుటకు ప్రభుత్వము వాటిమీద ఆధారపడరాదనియు మరొక సభ్యుడు కోరెను.

గుంటూరులో చేనేతకార్మికుల సత్యాగ్రహారంభము

గుంటూరు, ఫిబ్రవరి 15 : తమ ఇటీవలి నిర్ణయము ననుసరించి చేనేత కార్మికులు నేడు కలెక్టరు కార్యాలయము యెదుట సత్యాగ్రహమును ప్రారంభించిరి. అక్కడ కోటయ్యగారి నాయకత్వమున నడిచిన మొదటిబట్టలో ఇద్దరు స్త్రీలు కూడా పాల్గొనిరి. వీరితోపాటు దాదాపు నేయి మంది చేనేతకార్మికుల కుటుంబాలు కూడా కలెక్టరు కార్యాలయమువద్ద చేరినవి.

రాష్ట్రాలకు ధాన్యం కోటాలు

డిప్యూటీమంత్రి ప్రకటన

చైనానుంచి అదనపు బియ్యం సరఫరా సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: 1951 లో దేశంలో వివిధ రాష్ట్రాలకూ కేంద్రప్రభుత్వం నిర్ణయించిన ఆహార సప్లయి కోటాలను డిప్యూటీ మంత్రి తిరుమల రావుగారు నేడు పార్లమెంటులో వెల్లడించారు. మొత్తం కోటాలు 60 లక్షల 83 వేల టన్నులు.

రాష్ట్రాలకు కోటాలు ఈ కింది విధంగా ఉన్నవి.

రాష్ట్రం	కోరిన సప్లయి (టన్నులు)	ఇచ్చినకోటా (టన్నులు)
బీహార్	11,05,000	6,00,000
బొంబాయి	10,25,000	70,000
అస్సాం	1,45,000	24,000
మధ్యప్రదేశ్	3,77,000	2,00,000
మద్రాసు	7,36,000	4,00,000
ఉత్తరప్రదేశ్	8,99,000	2,00,000
ప. బెంగాల్	6,07,000	4,00,000
హైదరాబాద్	1,69,000	75,000
రాజస్థాన్	60,000	కోటాలేదు
సౌరాష్ట్ర	1,08,00	50,000
తిరువాన్కూర్-కొచ్చిన్	5,26,000	3,25,000
అజ్మీర్	47,000	35,000
ఢిల్లీ	2,26,000	1,96,000
కచ్చి	60,000	20,000
వింధ్యప్రదేశ్	9,000	కోటాలేదు
ఇతరప్రాంతాలు	2,50,000	2,50,000

చైనానుంచి ఇంకా ఆహార సప్లయి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: ప్రస్తుతం కంట్రాక్టు వ్రాసుకున్న 50 వేల టన్నులుకాక ఇంకా అధికంగా ఆహార ధాన్యాలను చైనా నుంచి సంపాదించటానికి భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని డిప్యూటీ మంత్రి తిరుమల రావుగారు పార్లమెంటులో తెలియ జేశారు. ఈ కొనుగోలు వస్తుపరటా రూపేణ జరుగుతుందనీ, చైనా కోరే జనపగోతాలను సప్లయి చేసి, వాటికి బదులు ఆహార ధాన్యాలను తీసుకుంటుందనీ ఆయ

బ్రిటిష్ రక్షణ పథకం

నిర్వహించే శక్తి అట్లీ ప్రభుత్వానికి లేదని కామన్సులో చర్చిల్ అభిశంసన

లండన్, ఫిబ్రవరి 14: కన్సర్వేటివ్ నాయకుడు చర్చిల్ నేడు అకస్మాత్తుగా లేబర్ ప్రభుత్వం మీద పక్కవాటుగా దెబ్బతీసే ప్రయత్నం చేశారు. 478 కోట్ల పౌన్ల ఖర్చుతో రక్షణ పథకాన్ని కొనసాగించాలని లేబర్ ప్రభుత్వం వేసిన పథకంతో తాను ఏకీభవిస్తున్నాననీ, అయితే ఆ పథకాన్ని కొనసాగించేశక్తి లేబర్ ప్రభుత్వానికి లేదని తాను అభిప్రాయపడుతున్నాననీ ఆయన నేడు కామన్స్‌లో ఒక 'సవరణ' తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఒకవిధంగా విశ్వాసరాహిత్య తీర్మానమే నని చెప్పదగ్గ ఈ తీర్మానం రేపు పార్లమెంటులో నెగ్గితే లేబర్ పార్టీ ప్రభుత్వం రాజీనామా పెట్టవలసి వస్తుంది. సోషలిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టటానికి ఒక్క వారంలోపుగా కన్సర్వేటివ్‌లు చేస్తున్న మూడో ప్రయత్నం ఇది. అయితే ఈ తీర్మానకూడా లేబర్ పార్టీ గెలవవచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు.

టాంకుల, విమానాల ఉత్పత్తి

రక్షణపథకం మీద నేడు కామన్సులో రెండురోజుల చర్చ ప్రారంభమైనది. రక్షణ మంత్రి షిన్వెల్ చర్చను ప్రారంభిస్తూ, బ్రిటన్ రెండు కొత్తటాంకు ఫాక్టరీలను నిర్మిస్తున్నదనీ, పరికొత్తరకం జెట్ విమాన ఇంజన్లను తయారు చేయటానికి కొత్త పథకాలు వేస్తున్నదనీ వెల్లడించారు.

సైన్యంలో వలస ప్రజలు

సాయుధ బలాలని పెంచేనిమిత్తం వలస దేశాల జనాభాను ఎక్కువగా వినియోగించే విషయమై బ్రిటన్ ఆలోచిస్తున్నదనికూడా ఆయన వెల్లడించారు.

"కొన్ని నెలలనుంచీ యుద్ధ ప్రమాదము ఎక్కువయినది. మూడోయుద్ధం అనివార్యమని మాత్రం అనుకోను. జర్మనీలో ఉన్న సైనిక డివిజన్ల సంఖ్య మూడింటి నుంచి నాలుగింటికి పెంచబడుతుంది. 2 కొత్తటాంకు ఫాక్టరీలు, జెట్ విమాన ఇంజన్ కర్మాగారాలూ నెలకొల్పబడతవి. బ్రిటన్ కనిపెట్టిన 'సెంచరియన్' టాంక్ సేన లన్నిటికీ సప్లయి అవుతుంది.

విమానదళం రెట్టింపు చేయబడుతుంది. ఫైటర్ దళాలన్నిటికీ ఇప్పుడు జెట్ ఇంజనులే అమర్చబడ్డవి. బాంబర్లకు కూడా ఇవి అమర్చబడతవి. సబ్మరీన్‌ల, మందుగుండుల ప్రాధాన్యాన్ని ఎదుర్కొనటానికి తగినట్లుగా అలం నిర్మించబడుతుంది. 1952 ఏప్రిల్‌కి మన సాయుధబలాల సంఖ్య 9 లక్షలుంటుంది.

బాంబర్, ఎగిరే బాంబులు మొదలైన విషయాలలో అభివృద్ధి సాధించబడినది.

ప్రాచ్యంలో సన్నాహాలు

ప్రాచ్యంలో మన బలాన్ని పెంచవలసి యుంచబడ్డది. అందుకోసం అప్పటికి మూడవదళాలు యేర్పాటైనవికూడా.

కొరియాలో కమ్యూనిస్టులు గెలిస్తే బెర్లిన్‌లో కానీ, పశ్చిమ జర్మనీలో కానీ వారు దబ్బతీయవచ్చును. అట్లాంటిక్ ఒప్పందం కింద కెనడా హాలెండుకు ఒక డివిజన్ సైన్యానికి కావలసిన ఆయుధసామగ్రిని సప్లయి చేసింది. బెల్జియంకు సెయ్యబోతున్నది. కామన్వెల్తు దేశాల బలాలుకూడా పరస్పరం పూర్తిగా సహకరిస్తున్నవి.

యుద్ధ మంత్రి స్ట్రేచీ మాట్లాడుతూ బ్రిటన్ నిర్మించే 10 డివిజన్ల సైన్యంలో 4 1/8 డివిజన్లు జర్మనీలో, అంతే మిగిలినప్రాంతాల్లో, మిగిలిన 1 1/8 డివిజన్ల సైన్యం స్వదేశంలోనూ ఉంచబడుతుందని వెల్లడించారు.

కొరియా యుద్ధంలో చైనా పాత్ర పట్ల కొందరు లేబర్ సభ్యులు వలిబుచ్చిన నైరాశ్యాన్ని కన్సర్వేటివ్‌లు విమర్శించారు.

బ్రిటనులో యుద్ధావసరాల నిల్వకు అదనపు వ్యయం

లండన్, ఫిబ్రవరి 14: యుద్ధావసరాలకు అవసరమైన వస్తువులను నిల్వవుంచేందుకు గాను బ్రిటన్ మామూలుకన్నా మరో ఒక కోటి 6 లక్షల పౌనులు ఎక్కువ ఖర్చుపెట్టదలచుకొన్నది.

ఈవిషయాన్ని నేడు ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడిచేసింది.

రిపబ్లికన్ సభ్యుల ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 14: తమ ఆర్థికస్థితిని తాము చక్కపరుచుకోటానికి పశ్చిమ యూరప్ దేశాలు తగినంతగా స్వయంకృషి చేయకపోయినట్లయితే, అమెరికా ఇకముందు వాటికి ఆర్థికంగా ఏ సహాయమూ చెయ్యకూడదని చెబుతూ అమెరికా దిగువ సభలోని రిపబ్లికన్ సభ్యులు 100 మంది ఈ వేళ సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనను లాగెన్సుస్మిత్తూ మరో అయిదుగురు రిపబ్లికన్లు కలిసి దిగువసభలో చర్చకు ప్రతిపాదిస్తారు. ప్రకటనలోని తక్కిన అంశాలివి:—

ఒకటి. విదేశాంగ విధానాన్ని కాంగ్రెసు ఎట్లా నెరిపితే అట్లా ప్రభుత్వం దిద్దుకుంటూ రావాలి.

రెండు, అమెరికా శత్రుదాడులకు దుర్బేధ్యంగా వుండేలాగు రక్షణవ్యవస్థను బలపరచాలి.

మూడు, రక్షణకింద తప్పతక్కిన అన్ని పద్దులకింద వ్యయాన్ని తగ్గించాలి.

నాలుగు, పశ్చిమార్ధ భూగోళమంతటా కట్టుదిట్టమైన రక్షణలు ఏర్పాటు చెయ్యాలి.

ఏలేశ్వరములో మశూచి

ఏలేశ్వరం, ఫిబ్రవరి 11: ఈ గ్రామములో సుమారు 2 నెలలనుంచి మశూచి వ్యాపించి యున్నది. ఇప్పటికి 6 మంది మరణించినట్లు తెలియుచున్నది. ప్రజలు, అధికారులు నివారణకు తరుణోపాయాలు చేయుచునే యున్నారు. (స్వ. వి.)

38-వ అక్షాంశరేఖ అధిగమన సమస్య

బ్రిటన్‌లోని అమెరికన్ రాయబారి ప్రకటన

లండన్, ఫిబ్రవరి 14: కొరియాలో 38 వ అక్షాంశాన్ని దాటాలా? వద్దా? అన్న విషయాన్ని తేల్చవలసింది ఐక్యరాజ్య సమితియే నని బ్రిటన్‌లోని అమెరికన్ రాయబారి నేడిచ్చట చెప్పారు.

ఈవిషయంలో అమెరికాకు గాని, బ్రిటనుకుగాని ఎట్టి ప్రమేయమూ లేదని, అన్నిట వ్యవహారం అంతా సమితి పర్యవేక్షణ క్రింద జరుగుతున్నదని ఆయన స్పష్టం చేశారు.

అమెరికా విదేశాంగ కార్యదర్శి అభిప్రాయం

వాషింగటను, ఫిబ్రవరి 14: కొరియాలోని అమెరికనుసేనలు 38 అక్షాంశరేఖను దాటునో లేదో ఆవిషయమై నేనిప్పుడేమియూ వ్యాఖ్యానించి చెప్పదలచుకోలేదని అమెరికా విదేశాంగ కార్యదర్శియగు డీన్ ఎచిసన్‌గారు నేడు చెప్పిరి. ఇప్పుడు కొరియాలో జరుగుచున్న యుద్ధవ్యవహారములకు ఆటంకములను, చిక్కులను కల్పించురీతిగా ఆవిషయములను గూర్చి నేను చర్చింపదలంచుటలేదని చెప్పిరి.

12 ఆసియారాజ్యాల కృషి

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 14: ఆఫ్ఘనిస్థాను, ఈజిప్టు, బర్మా, ఇండియా, ఇండోనీషియా, పర్షియా, ఇరాక్, లెబనాన్, పాకిస్థాను, సౌదీఅరేబియా, సిరియా, యేమెన్ లను 12 ఆసియా రాజ్యాల ప్రతినిధులు కొరియా యుద్ధసమస్యను సౌమ్యంగా శాంతముగా పరిష్కారము చేయవలెనని ఇదివరలో కృషి చేసియుండిరి. కొరియాయుద్ధ పరిష్కారము కొరకై కమ్యూనిస్టు చైనా ప్రభుత్వముతో సరాసరి రాయబారములను జరపవలెనని అయిక్యరాజ్యసమితి కార్యాలయమునకు వచ్చి తమకోరికను విన్నవించిరి. ఆ విధంగా సౌమ్య సంప్రతింపులద్వారా పరిష్కారము చేయుటకై తాము ఇంకా కృషి చేయుదుమని, తద్వారా దూరప్రాచ్య సమస్యలనన్నింటిని సౌమ్యంగా పరిష్కరించుటకు ప్రయత్నింపవలసియు తెలియజేసిరి.

కృష్ణాజిల్లా కురుమద్దాలి గ్రామంలో శ్రీరామ అవధూతమహర్షి అమ్మ సమాధిమీద దేవీ విగ్రహం ప్రతిష్ఠ 19 తే ఉదయం జరుగును.

పల్నాడు గ్రామంలో పోలీసు కాల్పులు

—(o)—

గాయపడిన ఆరుగురికి గుంటూరులో చికిత్స

గుంటూరు, ఫిబ్రవరి 15: పల్నాడు తాలూకా కళ్లగుంటలో పోలీసు కాల్పుల వల్ల గాయపడ్డ 6 గురిని ఇక్కడికి తీసుకువచ్చి ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో ఇద్దరు స్త్రీలు. ఈ ఇద్దరిలో ఒకామె కుడిచేతిని తీసివేశారు.

ప్రత్యేక సాయుధపోలీసులు గ్రామకక్షలో జోక్యం చేసుకొని, తుదకు కాల్పులు జరిపారనీ, అందువల్ల చాలమంది గాయపడ్డారనీ, ఆస్పత్రిలో కోలుకొంటున్నవారు తెలిపారు.

పోలీసు ఉన్నతోద్యోగులను అడగగా తమకు వివరాలేమీ తెలియవన్నారు.

కలెక్టరు అయిదాస్, డి. ఎస్. పి. ధనరాజులుగార్లు కళ్లగుంటకు 6 మైళ్లలో గల వెలుదుర్లిలో మకాం చేసివున్నట్లు తెలిసింది. కళ్లగుంట గుంటూరుకు 70 మైళ్లలో వుంది. (స్వ. వి.)

పార్లమెంటు కాంగ్రెసు పార్టీ ఉపనాయకునిగా ఆజాద్ ఏకగ్రీవ ఎన్నిక

కార్యవర్గసభ్యులుగా వెంకట్రావు, అనంతశయనం, ఎన్. జి. రంగా గారల ఎన్నిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీవారు నేడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌గారిని, శ్రీ॥ శ్రీ॥ సర్దార్ పటేలుస్థానే తమ ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవముగా నెన్నుకొనిరి.

ఈ ఎన్నిక విషయమై కొన్నాళ్ళుగా రాజధాని నగరములో శ్రద్ధాసక్తులు మిక్కుటముగా నుండెను. హోంశాఖమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు పార్టీ ఉపాధ్యక్ష పదవికి మౌలానా ఆజాద్‌గారిపేరు సూచించి నప్పుడు సభ్యులు హర్షధ్వనులు గావించి ఏకగ్రీవముగా, పోటీలేకుండా వారిని ఆస్థానమునకు ఎన్నుకొనిరి. పండిత నెహ్రూగారు యిక ముందు గూడ పార్టీనాయకులుగా నుందురు. శ్రీ సత్యనారాయణ సిన్హాగారు ప్రధాన సమావేశకర్తగా తిరిగి ఎన్నికయైరి.

ఇదివరలో వలెగాక ఈ సంవత్సరము ఇతర కార్యకర్తల ఎన్నిక సభ్యుల స్వేచ్ఛా నిర్ణయమునకు వదలివేయబడెను. పండితి తాకూర్‌దాస్ భార్గవ, శ్రీ టి. ఎన్. సింగ్ శ్రీ రాజాబహద్దూర్ గారలు అధిక వోట్లతో కార్యదర్శులుగా ఎన్నికయైరి. శ్రీ అలగేశన్, శ్రీమతి రేణుకాగారలు పోటీచేసి ఓడిపోయిరి. శ్రీ యు. ఎస్. మాలవ్యా, శ్రీ డి. పి. భారువా. శ్రీ సీతారామ జాజూ, డా॥ చన్నారెడ్డిగారలు సమావేశకర్తలుగా నెన్నికయైరి. శ్రీ రామనాథ్ గోయెంకాగారు ఆడిటర్‌గా ఏకగ్రీవముగా ఎన్నికయైరి. శ్రీ ప్రభుదయాల్ గారు కోశాధికారిగా ఎన్నికయైరి.

కార్యవర్గమునందలి 15 స్థానములకు 40 మంది పోటీ చేసిరి. ఈక్రింద పేర్కొన్న సభ్యులు కార్యవర్గమునకు ఎన్నికయైరి. శ్రీ జగజీవన్‌రామ్, శ్రీమతి సుచేతా కృపలానీ శ్రీ అనంతశయనం అయ్యంగారు, షేక్ మహమ్మద్ అబ్దుల్లా, శ్రీ హరికృష్ణ మెహతాబ్, శ్రీ మహావీరత్యాగి, శ్రీ కళా వెంకట్రావు, డా॥ బి. వి. కేస్కరు, ప్రో॥ ఎన్. జి. రంగా, శ్రీ చిక్కిన్ బేహారివర్మ, శ్రీమతి రేణుకాచె, శ్రీ మోహనలాల్ గౌతమ్, శ్రీ కె. హనుమంతయ్య, శ్రీ హరిహరనాథశాస్త్రి, జ్ఞాని గురుముఖసింగ్ ముసాఫిర్ గారలు.

భారతీయ నౌకా శాఖకు కొత్త సర్వసేనాని

రియర్ అడ్మిరల్ బిజే నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: వచ్చే అక్టోబరు నుంచి వైస్ అడ్మిరల్ సర్ మోహిందు పాకిస్థానే భారతీయ నౌకాదళానికి సర్వసేనానిగా రియర్ అడ్మిరల్ పి. టి. ఎస్. బిజేనను నియమించనుంచి అవుతుందని భారత ప్రభుత్వం ఈ వేళ ప్రకటించింది. బిజే బ్రిటిష్ నౌకాశాఖలో పనిచేస్తున్నాడు; భారత ప్రభుత్వం కోరికపై ఈయనను కొంత కాలంపాటు భారతీయ నౌకాశాఖలో పనిచేయనివ్వడానికి బ్రిటిషు ప్రభుత్వం సమ్మతించింది.

వాన్నూ నగరంపై కమ్యూనిస్ట్ దాడి

చిప్యాంగ్ పైకూడా దాడి

టోకియో, ఫిబ్రవరి 15: వాన్‌జూ నగర ప్రాకారాలను నేడు కమ్యూనిస్టుసేనలు వచ్చి తాకుతున్నాయి. రాత్రిఅంతా చైనా సేనలు ఈనగరంమీద తీవ్రమైన దాడులను ఎత్తడానికి ప్రయత్నించాయిగాని, ఈనగరం ఇంకా సమితి సేనల చేతుల్లోనే వుంది.

చిప్యాంగ్‌మీద గూడా కమ్యూనిస్టులు తీవ్రమైన దాడులు చేస్తున్నారు గాని, సమితి సేనలు వారిని పరాభూతం చేస్తున్నాయి.

వాన్జూ-యోజూ-చిప్యాంగ్‌ల ప్రాంతం అతి ముఖ్యమైన కీలకప్రాంతం. కమ్యూనిస్టులు ఈప్రాంతాన్ని ఆక్రమించుకునే ఉద్దేశంతో వీటిని చుట్టుముట్టారన్న మాటే గాని అవి పడిపోతాయన్న భయం అనవసరమని అమెరికన్ 10 వ కోరు తాలూకు ఉద్యోగులు పేర్కొంటున్నారు.

వాన్జూవద్ద రాత్రి ప్రచండమైన యుద్ధం రేగి, ఈ సందర్భంలో బయలుదేరిన అగ్నిజ్వాలలతో ఆరాత్రి పగలైంది. అర్ధరాత్రివేళకు సమితిసేనలు కమ్యూనిస్టులను వెనక్కు నెట్టాయి. ఉదయం కాగానే నగరానికి ఉత్తరంగా యుద్ధం ప్రారంభమైంది.

సేవూల్ ప్రాంతంలో రెండుచోట్ల కమ్యూనిస్టులు బోట్లలో హాన్‌నదిని దాటారుగాని, తిరిగి నదిక్కి నెట్టబడినారు.

కొరియాలో దురాక్రమణకుదిగిన అమెరికా సైన్యాలను, శాంతియుత పరిష్కారానికి అంగీకరించని ఇతర దేశాల సైన్యాలను కొరియా పీపుల్సు సైన్యాలు, చైనా వాలంటీరు బలాలు పూర్తిగా ఓడించగలవని చైనా ఉపవిదేశాంగమంత్రి జనరల్ వూ నేడు ప్రకటించారు.

జపుల్లా-ట్రూమన్ సంభాషణలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 14: పాకిస్థాన్ విదేశాంగమంత్రియైన సర్ యం. జఫ్రుల్లాఖాన్ నేడు 'వైట్‌హౌస్'లో అధ్యక్షుడు ట్రూమనును కలుసుకొని, అంతర్జాతీయ పరిస్థితిని గురించి, చర్చించారు.

ఆ సందర్భంలో ఆయన ట్రూమనుకు కొరియా ఇంగ్లీషు భాషాంతరీకరణ రెండవ సంపుటపు ప్రతిని బహుమతిగా యిచ్చారు.

క్రింటు తేడు 'వైట్‌హౌస్'కు వచ్చి వెళ్లిన తర్వాత దీని ప్రథమ సంపుటాన్ని అధ్యక్షుడు ట్రూమనుకు జాన్‌చిచ్చియుండినట్లు సర్ జఫ్రుల్లా నెప్పారు.

"మా ఉభయదేశాలకూ సంబంధించి, అంతర్జాతీయ పరిస్థితికి అనుగుణంగా ఉభయులకూ ప్రయోజనకరమైనట్టి విషయాలను గురించి మేము చర్చించుకొన్నాము." అన్నారు.

'కంట్రోళ్లు చెడ్డవే; వాటిని ఎంత త్వరగా వదిలిస్తే అంతమంచిది'

ఆహార సలహాసంఘ సమావేశంలో ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారి ప్రసంగం

మదరాసు, ఫిబ్రవరి 15: "కంట్రోళ్లు చెడ్డవే. వాటిని ఎంత త్వరగా వదిలించుకుంటే అంతమంచిది. అందుకే మేముందు పల్లెప్రాంతములలో పాలాలు లేనివారికి ఆహారము అందించుటకు తగు కావుదలతో రేషనింగ్ రద్దుచేయదలచుకున్నాము. అంతా సవ్యంగా నడిచినోడు. కష్టాలు రాకతప్పవు. ప్రతి ప్రాంతములోను సంగతి సందర్భములు గమనించిన్నీ, సమయానుకూలముగ ఆహారము దిగుమతిచేసిన్నీ, ఇతర మార్గములలోను తగుచర్య గైకొనవలెను. అందరి సహకారము లేనిదే ఇది సఫలము కాదు," అని ముఖ్యమంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామి రాజా నేడు రాష్ట్ర ఆహార సలహాసంఘ సభ్యులకు స్వాగత మిచ్చుచూ నుడివిరి.

నేడు ముఖ్యమంత్రి అధ్యక్షతను జరుగుచున్న రాష్ట్ర ఆహారసలహాసంఘ పంచమ సమావేశమునకు పలువురు సభ్యులు, ఆహార మంత్రి శ్రీ రోస్ విక్టోరియా, ఆహారశాఖ కార్యదర్శి హాజరైరి.

ముఖ్యమంత్రి స్వాగతోపన్యాసములో ఇంకనూ ఇట్లు చెప్పిరి:-

మనమెంతో కృషిచేసినా పరిష్కారము కాకుండా వుంటున్న రాష్ట్రంలో ఆహార కొరత సమస్యగురించి చర్చించుటకు సమావేశమయినాము. గత సమావేశములో అప్పట్లో పరిస్థితులనుబట్టి రాష్ట్ర ఆహారస్థితిని చర్చించియున్నాము. అప్పట్లో కొలమానము బాగుండి పరిస్థితి బాగుపడగలదని ఆశించియున్నాము. మీ సహాయాలు ఎంతయో సహాయమయినవి. సాధ్యమైనంతవరకు అమలు జరిపితిమి. సూచనలపై తీసుకొనిన చర్యలుగురించిన నివేదిక మీకు అందజేసియున్నాము. 1950 లో ఆహారస్థితి ఎంత ఆందోళనకరముగయున్నదీ, ప్రభుత్వమువారెంత కృషిచేసియున్నదీ పల్లెప్రాంతములో రేషనింగ్ భగ్నముకాకుండా చేయలేకపోయినదీ గత సమావేశములో సభ్యులకు విశదపరచియున్నాము. వరసగా నాల్గవ సంవత్సరముకూడ ప్రకృతి వ్యతిరేకమవుతుందని అనుకొనలేదు. వరసగా నాలుగు సంవత్సరముల అనావృష్టివల్ల ఉత్పత్తి బాగా దెబ్బతినెను, వర్షాధార ప్రాంతములలో ఆహార కొరతే గాక నిరుద్యోగులకు ఉద్యోగము చూపించవలసి వచ్చింది. దీనికి తోడుగ సరుకు సేకరించి దిగుమతి చేయుటకు భారత ప్రభుత్వమునకు కష్టమైనది. ఇది అంతర్జాతీయ సమస్యతో ముడిపడింది. తత్ఫలితముగ దేశమంతటా రేషన్ ప్రమాణమును 12 ఔన్సుల నుండి 9 ఔన్సులకు తగ్గించ వలసి వచ్చెను. ఈ విధముగ 1951 సంవత్సరము నిజానికి చెడుగ ఆరంభమైనది. పల్లెప్రాంతములలో రేషనింగ్ రద్దుచేసి, తీవ్రసేకరణను నిలిపి వేసిన పరిస్థితి బాగుపడగలదని గత సమావేశములో పలువురు సూచించి యుండిరి. ఉత్పత్తిని అధికము చేయవలెనని కూడా అనిరి. పలువురు శాసన సభ్యులు కూడ ఇల్లాటిఅభిప్రాయమే ఇచ్చిరి. కొరవ జిల్లాల నుండి సేకరణలో జబర్దస్తీ ఎక్కువగ యున్నట్లు ప్రభుత్వమునకు విన్నపములు అందినవి. వీని దృష్ట్యా పరిశీలించి కొరవ జిల్లాలలో సేకరణ రేషనింగ్ రద్దు చేసిన గ్రామీణుల బాధ నివారణఅవుతుందని ప్రభుత్వమువారు నిర్ణయమునకు వచ్చిరి. ఈ విషయమై ఇండియా ప్రభుత్వముతోనూ, కేంద్ర ఆహారమంత్రితోను ముచ్చటించి గ్రామములలో రేషనింగ్ రద్దుకు ఒక సమగ్ర ప్రణాళిక తయారుచేసినారు. ఈ కొత్త స్కీము అన్ని జిల్లాలలో అమలులోనికి వచ్చెను. రేషనింగ్ రద్దు ఫలితమును నిర్ణయించుటకు ఇంకా సమయము రాలేదు. కొన్నిచోట్ల ధరలు పెరిగినవనీ కొన్నిచోట్ల బ్లాక్ మార్కెటు ధరలు తగ్గినవనీ చెపుతున్నారు. రేషనింగ్ రద్దువలన అనుకున్న ఫలితములు వచ్చిందీ లేనిదీ చెప్పుటకు మరికొన్ని నెలలు గడవాలి. గ్రామప్రాంతములలో రేషనింగ్ రద్దు అయిందనీ ప్రజలకు అన్నము పెట్టవలసిన బాధ్యత తప్పలేదని ప్రభుత్వమునకు తెలుసును. ప్రస్తుతము ఒక ప్రక్క ఆహార ధాన్యములను కూడబెట్టుకుంటూ మరొక ప్రక్క ఉత్పత్తిదార్లు కొనివారు తిండిలేక మాడకుండా చూడవలసియున్నది. ఇందుకు సరసమైన ధరలకు విక్రయించే దుకాణములను తెరచుట అవసరము. మునిసిపాలిటీలు, పారిశ్రామిక కేంద్రముల తరువాత మేజరు, మైనరు పంచాయతీలలోను, నేతవారు, జాలర్లు మొదలగువారు వుండు కేంద్రములలోను వుత్పత్తిదార్లు కొనివారు చాల మంది వుండెదరు. కనుక ఈ ప్రాధాన్య క్రమములో రిలీఫ్ దుకాణములను పెట్టవలెనని మా ఉద్దేశ్యము.

కొరతను, అవసరములను గమనించి రాష్ట్ర ప్రభుత్వము, ఇండియా ప్రభుత్వము వారిని పది లక్షల టన్నుల ఆహారధాన్యములను సప్లయిచేయవలెనని కోరియుండెను. ఇండియా ప్రభుత్వము 4 లక్షల టన్నుల మాత్రము సప్లయిచేయగలమనిరి. సమయము వచ్చినప్పుడల్లా 10 లక్షల టన్నులను సప్లయిచేయవలెనని కోరుచునే వుండెదము. అంతవరకూ కొత్త స్కీమును జయప్రదము చేయవలసిన బాధ్యత మనపైనయున్నది. అందుకు మనము ఈక్రింది చర్యలు తీసుకొనవలసియున్నది.

(1) మిగులు జిల్లాలు మిగులు ధాన్యమును సేకరణకు ఇచ్చివేయవలెను.

(2) గ్రామములలో ఆహార ధాన్యములు తరగకుండుటకు చట్టరీత్యా రేషనింగు అమలులోవున్న చోట్లకు గ్రామములనుండి ధాన్యములరవాణాను శాయశక్తుల అరికట్టవలెను.

(3) కొరవ జిల్లాలలోని వుత్పత్తి దార్లు పాలాలు లేనివారికి తమ వద్దనున్న మిగులు ధాన్యమును కంట్రోలుధరకు అందించవలెను.

(4) అనావృష్టి జిల్లాలలో ఆహార ధాన్యములరవాణా, ధరలనిరాదరణ అజమాయిషి జాగ్రత్తగ వుండవలెను.

ఈ కొత్త విధాన ఫలితమును తెలుసుకొనుటకు కేంద్రము, ఇతర రాష్ట్రములు ఆదుర్దాగ వున్నవి. ఈ స్కీము ఫలప్రదమైన మదరాసుకు మంచికీర్తి లభించగలదు. అదిగాక ఇది కంట్రోళ్లు రద్దుకు నాందీప్రస్తావన కాగలదు. కనుక, మీకు మాద్వారా ప్రజాసామాన్యమునకు ప్రభుత్వముతో సహకరించి ప్రభుత్వ సంకల్పము జయప్రదమగుటకు తోడ్పడవలసి నదిగా విన్నవించుచున్నాను.

సభ్యుల సూచనలపై ప్రభుత్వనివేదిక

1950 అక్టోబరు 27, 28 తేదీలలో జరిగిన రాష్ట్ర ఆహార సలహాసంఘ సమావేశములో వచ్చిన సూచనలమీద తీసుకొనిన చర్యలను వివరించుచూ మదరాసు ప్రభుత్వము సలహాసంఘ సభ్యులకు ఒక నివేదికను అందజేసిరి.

ప్రమాణముల నిర్ణయము, జబర్దస్తీ సేకరణ నిలుపుదల:- ప్రభుత్వమువారి నూతన విధానము ననుసరించి తీవ్రసేకరణ మిగులు జిల్లాలలోని డెల్టా ప్రాంతములలోను, బాగా కొరవ జిల్లాలైన మలబార్, నీలగిరులలో మాత్రము జరుగుతుంది. ఈజిల్లాలలో కూడ ఉత్పత్తి, రైతు అవసరములు, సేకరణ పూర్వానుభవమును బట్టి ప్రమాణ నిర్ణయము జరుగుతుంది. తీవ్రసేకరణ విధానము క్రింద మిన హాయింపులకు తావులేదు. రైతుల అవసరములు పోగా మిగిలిన దానినే సేకరించెదరు. సరుకును మరుసరచినట్లు అనుమాన మున్నప్పుడే బెదురుగా జబర్దస్తీగ సేకరించెదరు.

ధాన్యం ధరపెంపకము: సేకరణ దరల నిర్ణయము దేశవ్యాపితముగ జరుగవలసినది. ఆహారధాన్యముల ధరలను తగ్గించుటయె భారతప్రభుత్వముహారి విధానముగ యున్నది. ఈసంవత్సరము కూడ నిరుటి ధరలనే అమలు నందుంచుటకు భారతప్రభుత్వము ఈరాష్ట్రమునకుప్రత్యేకముగ అనుమతి ఇచ్చియున్నది. ధరపెంచిన ఖర్చును రాష్ట్ర ఆదాయము నుండి వెచ్చించవలసియుండును. రాష్ట్రప్రభుత్వము ఖర్చుభరించే స్థితిలో లేదు.

భారీ ప్రాజక్టుల అభివృద్ధి: కృష్ణా, పెన్నారుప్రాజక్టు గురించి సమగ్రపరిశీలన జరుగుచున్నది. రామపాద సాగరప్రాజక్టు విషయములో ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ కేంద్ర ఇరిగేషన్ బోర్డుకు చెందిన శ్రీఖోస్లాతో సంప్రదించి అంచనాలను సంస్కరించుచున్నారు.

బావుల సబ్సిడీ కొత్తస్కీము: బావుల సబ్సిడీ కొత్తస్కీమును నూతులక్రింద వ్యవసాయము జరిగేప్రాంతములలో 1951-52 లో కూడా అమలునందుంచుట గురించి ప్రభుత్వమువారు పరిశీలించుచున్నారు. త్వరలోనే వుత్తర్వులు జారీకాగలవు.

ఎరువులకు అప్పులు: డెల్టాప్రాంతములలో వరిపంటకు రసాయనిక ఎరువుల సప్లయి కి సంబంధించిన ఒక స్కీమును ప్రభుత్వమువారు మంజూరుచేసిరి. మొదట్లో మొదటి పైరుకు మాత్రము ఇవ్వసంకల్పించబడెను. కాని దీరిమిలా తూర్పు, పడమర గోదావరి జిల్లాలలో రెండవపంటకు కూడ ఈస్కీము వర్తింపజేసిరి. ఈస్కీముక్రింద రసాయనిక ఎరువుల నిమిత్తం ఒక్కొక్కరికి వడ్డీలేకుండా రు 200/- లవరకు అప్పులు ఇచ్చెదరు. అప్పు మొత్తము పంటకాలములో వసూలు చేయుదురు.

ప్రత్యేక ఆహ్వానంపై సమావేశానికి హాజరైన మైసూరులోని కేంద్ర ఆహార పరిశోధన సంస్థ డైరెక్టరు డా॥ వి. సుబ్రహ్మణ్యంగారు దుంప బియ్యమును తయారుచేసే పద్ధతి దాని ప్రయోజనము గుణములను సభ్యులకు వివరించిరి. సాధారణ బియ్యమునకుగల గుణములే యీ దుంప బియ్యమునకు కూడా కలవని వేరు సెనగ టాపియోకాకొనండి యీ విధమున తయారయ్యే బియ్యము సామాన్యమైన కంటే చౌకగాను పుష్టికరముగాను నుండునని సయితము తెలిపిరి. దానివల్ల ఆహార సమస్య చాలావరకు తీరగలదనిరి.

ఆహార సలహాసంఘ సభ్యులయు, అసెంబ్లీ కౌన్సిలు సభ్యులయు సలహా అనుసరించి గ్రామాంతర రేషనింగును రద్దుచేసినందుకు ప్రభుత్వమును సభ్యులు అభినందించిరి. అదనపు జిల్లాలందు మునిసిపాలిటీలలో స్టాటూటరీ రేషనింగ్ అమలు పరచే ఆలోచన మానివేయవలెనని ఒక సభ్యుడు సూచించెను. ప్రభుత్వము జరుపుచున్న పంటమహాసూల్ మదింపులు సరియైన ఆధారప్రమాణముగల నికరమైన లెక్కలుగా లేవనియు, సందేహాస్పదముగా నున్నవనియు, ఆహారోత్పత్తి లెక్కలను తేల్చుటకు ప్రభుత్వము వాటిమీద ఆధారపడరాదనియు మరొక సభ్యుడు కోరెను.

గుంటూరులో చేనేతకార్మికుల సత్యాగ్రహారంభము

గుంటూరు, ఫిబ్రవరి 15: తమ ఇటీవలి నిర్ణయము ననుసరించి చేనేత కార్మికులు నేడు కలెక్టరు కార్యాలయము యెదుట సత్యాగ్రహమును ప్రారంభించిరి. అక్కడ కోటయ్యగారి నాయకత్వమున నడచిన మొదటిబృందములో ఇద్దరు స్త్రీలు కూడా పాల్గొనిరి. వీరితోపాటు దాదాపు వేయిమంది చేనేతకార్మికుల సమూహము కూడా కలెక్టరు కార్యాలయమువద్ద చేరినది.

రాష్ట్రాలకు ధాన్యం కోటాలు

డిప్యూటీమంత్రి ప్రకటన

చైనానుంచి అదనపు బియ్యం సరఫరా సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: 1951 లో దేశంలో వివిధ రాష్ట్రాలకూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఆహార సప్లయి కోటాలను డిప్యూటీ మంత్రి తిరుమల రావుగారు నేడు పార్లమెంటులో వెల్లడించారు. మొత్తం కోటాలు 60 లక్షల 83 వేల టన్నులు.

రాష్ట్రాలకు కోటాలు ఈ కింది విధంగా ఉన్నవి.

రాష్ట్రం	కోరిన సప్లయి (టన్నులు)	ఇచ్చినకోటా (టన్నులు)
బీహార్	11,05,000	6,00,000
బొంబాయి	10,25,000	70,000
అస్సాం	1,45,000	24,000
మధ్యప్రదేశ్	3,77,000	2,00,000
మద్రాసు	7,36,000	4,00,000
ఉత్తరప్రదేశ్	3,99,000	2,00,000
ప. బెంగాల్	6,07,000	4,00,000
హైదరాబాద్	1,69,000	75,000
రాజస్థాన్	60,000	కోటా లేదు
సౌరాష్ట్ర	1,08,00	50,000
తిరువాంకూర్-కొచ్చిన్	5,26,000	3,25,000
అజ్మీర్	47,000	35,000
ఢిల్లీ	2,26,000	1,96,000
కచ్చి	60,000	20,000
వింధ్యప్రదేశ్	9,000	కోటా లేదు
ఇతరప్రాంతాలు	2,50,000	2,50,000

చైనానుంచి ఇంకా ఆహార సప్లయి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: ప్రస్తుతం కంట్రాక్టు వ్రాసుకున్న 50 వేల టన్నులుకాక ఇంకా అధికంగా ఆహార ధాన్యాలను చైనా నుంచి సంపాదించటానికి భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని డిప్యూటీ మంత్రి తి

"రక్తోజ్" నీవింటట నల్ల బొద్దిరోజుల్లోనే మంచి కొత్త నెత్తురునీ నరాలలో ప్రవహింపచేస్తున్నట్టు మీరు గుర్తిస్తారు. మీ ముఖానికి తిరిగి వర్చస్సు చేకూరుతుంది. రక్తోజ్ ఏరక్త రక్తహీనతనైనా తప్పక లొగిస్తుంది.

రక్తోజ్

పుష్టిగల కొత్తనెత్తురునిస్తుంది

దక్కన్ ఆయుర్వేదాశ్రమం ఫార్మసీలిమిటెడ్,
హైదరాబాద్ - దక్కన్.

ఆంధ్ర జిల్లాలకు సోల్ ఆర్గనైజరు.
శ్రీ సి. కే. మూర్తి, బకింగ్‌హాంపేట, బెజవాడ
డిస్ట్రిబ్యూటర్స్:
మెడికల్ షాప్, తెనాలి.

†

దేవుడు ప్రేమ స్వరూపి,

అదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. చెట్లును, జలమును, గడ్డిని, చెట్లను, ఫలపుష్పములు మొదలైనవి సృజించెను. ఇదంత సృజించబోయే మనుష్యుల కొరకై ప్రేమచేత సిద్ధముగాచేసెను. ఎంత ప్రేమ. నిన్ను నన్ను ప్రేమించును. నమ్ముచున్నారా?

The Roses, Kotagiri, Nilgiris.

అతిమూత్రవ్యాధి వారంరోజులలో నెమ్మదించును

మూత్రంతో అధికంగా చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పాలబడినవారు ఆ రోజు కా రోజు మృత్యువుకు అన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంత కాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణంలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం అయిన వెడలటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కుడుపులు, కంటిపొర ఇతర చికాకులు సంభవించును. పీనస్ చారమ్ అదునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేలకు వేలమంది మృత్యు ముఖం నుండి బయటపడ్డారు. దీన్ని వాటితే రెండవ లేక మూడవరోజునుండే. మూత్రంలో చక్కెరతగ్గించి అత్యధిక మూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పథ్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరంలేదు. ఉండ్లీపలో వివరము లుగల కరపత్రానికి వ్రాయండి : ఉచితంగా సంపుతాము.

59 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6—12—0 లు.
ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

పీనస్ రీసెర్చి లేబరెటరీ,
పోస్టు బాక్సు నం. 587, కలకత్తా (A. P.)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

సౌత్ వెస్టు లైనుమీద త్యాకల్ స్టేషనువద్ద $1\frac{1}{2}$" కంకరరాయి సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు.

పైపనికి సీలు వేసిన టెండర్లు

మద్రాసు, పార్కు టౌనులోని ఎం. & ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీరుగారి ఆఫీసులో 1951-వ సం॥ ఫిబ్రవరి 28-వ తేదీ బుధవారము పగలు 12 గంటలవరకు చేరులాగున వారిచే కోరబడుచున్నవి.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. పెట్టు 1-కి పదిరూపాయల వంతున చెల్లించి సదరు ఫారములు చీఫ్ యింజనీరుగారినుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు.

ఈ రైల్వే ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుకు ధరావతు సొమ్ముక్రింద రు 1,000/-లు చెల్లించి సదరు రశీదును టెండర్లతో జతపరిచి పంపవలెను.

టెండరు ఫారములు 1951-వ సం॥ ఫిబ్రవరి 27-వ తేది మంగళవారము మధ్యాహ్నం 3 గంటలవరకు జారీ చేయబడును.

తక్కువ టెండరునుగాని మరి యే టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత చీఫ్ యింజనీరుగారికి లేదు.

జర్మనీ పునరాయుధ ధారణ ప్రమాదకరం

సమ్నర్‌వెల్స్ హెచ్చరిక

జెనీవా (స్విట్జర్లాండు), ఫిబ్రవరి 13: "జర్మనీని మళ్లీ సాయుధంగా చేయటమున్నది చెప్పశక్యంకాని పొరబాటు" అని అమెరికన్ విదేశాంగశాఖ సహాయ మంత్రిగా పనిచేసిన సమ్నర్‌వెల్స్ నేడు స్విట్జర్లాండ్ విశ్వవిద్యాలయంలో మాట్లాడుతూ హెచ్చరించారు.

'మాజినోలైన్' మనస్తత్వాన్ని విమర్శిస్తూ ఆయన ఈ హెచ్చరికను చేశారు:

"జర్మనీని సాయుధంచేస్తే అది అట్లాంటిక్ సిద్ధాంతపుతేలనిదని నిరసనభావాన్ని కలిగిస్తుంది. రష్యన్ ప్రచారానికి చాలా అనువుగా ఉంటుంది. పశ్చిమయూరప్ రక్షణలో మొదట శ్రేణిలో నిలబడటానికి జర్మన్లే అంగీకరించటంలేదు," అని కూడా సమ్నర్‌వెల్స్ హెచ్చరించారు.

(మాజినోశ్రేణి అన్నది గత యుద్ధానికి ముందు ఫ్రాన్స్ తన తూర్పు సరిహద్దులో నిర్మించిన రక్షణశ్రేణి. ఇది దుర్భేద్యమని ఫ్రాన్స్ నమ్మివ్యవహరించిందికాని, జర్మన్లు అతిస్వల్ప కాలంలో దానిని తుడిచిపెట్టారు.)

ఫ్రెంచి హైకమిషనర్ వివరణ

ఫ్రాంక్‌ఫర్టు, ఫిబ్రవరి 13: "యూరప్ రక్షణకు పశ్చిమ జర్మనీ సైనిక బలాన్ని సప్లయిచేస్తే, అప్పటినుంచీ పశ్చిమ జర్మనీలోని మిత్రరాజ్యాల ఆక్రమణ ముగిసి పోవలసిందే. ఆక్రమణకు బదులుగా పశ్చిమ మిత్రులతో ఒప్పందాలు చేసుకోవలసి ఉంటుంది." అని జర్మనీలో ఫ్రెంచి హైకమిషనర్ నేడిక్కడి నెల్లడించారు.

కోసీసదీడామ్ నమూనాలు

డెవ్వర్ ఇంజనీరింగు కేంద్రంలో పరీక్షలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 9: భారతప్రభుత్వం తరఫున అమెరికా పునరుద్ధరణశాఖ డెవ్వర్ ఇంజనీరింగు కేంద్రంలో చేసిన పరీక్షల ఫలితంగా కోసీసదిడామ్ నిర్మాణంలో భారతప్రభుత్వానికి 1 కోటి డాలర్లు మిగులుతుందని తెలుస్తున్నది.

కోసీసదిడామ్ 785 అడుగుల ఎత్తు ఉంటుంది. ప్రస్తుతం ప్రపంచంలోకల్లా ఎత్తయిన హూవర్ డామ్‌కన్న ఇది ఎత్తయినది. హూవర్ డామ్ నెవాడాలో లాస్‌వేగాస్ వద్ద ఉన్నది. కోసీసదిడామ్‌వల్ల 40 లక్షల ఎకరాలభూమి సాగు అవుతున్నది.

ట్రూమన్ చతుర్థసూత్ర ప్రణాళికరీత్యా అమెరికా పునరుద్ధరణశాఖ ఇతర దేశాలకు సహాయంగా సాంకేతిక నిపుణులను పంపుతుంది. ఇంజనీరింగు సమస్యల పరిష్కారానికి అన్నివిధాలా తోడ్పడుతుంది.

కోసీసదిడామ్ నమూనాలను పరీక్షించి, సలహాలనీయడానికి భారతప్రభుత్వం 30 వేల డాలర్లు చెల్లించింది. అమెరికా పునరుద్ధరణ శాఖ ఆ మొత్తంలో సగంమాత్రమే ఖర్చు చేసి, మిగిలిన మొత్తాన్ని తిరిగి పంపుతున్నది.

డెవ్వర్ ఇంజనీరింగు కేంద్రంలో జరిగిన పరీక్షల ఫలితంగా కోసీడామ్ నమూనాలలో కొన్ని సవరణలు ప్రతిపాదించడమైనది. ఇప్పటి ప్రణాళిక ననుసరించి నీటిపారుదల వసతుల నిర్మాణం 4 సంవత్సరాలలోను, డామ్ నిర్మాణం 11 సంవత్సరాలలోను ముగియగలదు.

దేశంలో జలమార్గాల అభివృద్ధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: దేశంలో నదులన్నీ అభివృద్ధిచేసి, లేనిచోటకాలువలుత్రవ్వి రైల్వేలు రాకముందు రవాణా ప్రయాణాల విషయంలో వాటి కలాంటి ప్రాధాన్యం వుండేదో, ఇంచుమించుగా అంత ప్రాధాన్యాన్ని మళ్ళీ ఈనాడుకలగజేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇందుకు ఇదివరకే కొన్ని పథకాలు తయారుచేసి పనికూడా ఆరంభించటం అయినది. త్వరలోనే ఇంకాకొన్ని పథకాలు తయారు చేస్తారనిన్నీ తెలుస్తున్నది.

భారతదేశంలో నదులపై సరుకు రవాణా అనే పేరుతో కేంద్ర ప్రభుత్వ రవాణా కమిషన్‌వారు ప్రచురించిన ఒక కరపత్రంలో స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం ఈ విషయంలో చేసిన కృషి అంతా సవిస్తరంగా వివరించబడింది. ఇదివరకు నదులమీద రవాణా ప్రయాణాలు రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణ కింద ఉండేవి. అందువల్లనే నదీ సౌకర్యాలను ఇంత నిర్లక్ష్యం చెయ్యటం జరిగింది. ఇప్పుడీ విషయాన్ని మొత్తం రాజ్యాంగంలో కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ కింద చేర్చడం అయింది.

పోతే ఇక నదుల అభివృద్ధికి వేసిన పాత ప్రాజెక్టు లేమిటో పరిశీలిద్దాం.

ఒరిస్సాలోని హీరాకుడ్ డామ్: దురాకోహంగా ఉన్న మహానది దీనివల్ల 800 మైళ్ల పొడవున ప్రయాణానికి సుగమం అవుతుంది.

బొంబాయి రాష్ట్రంలోని కర్రపారా ప్రాజెక్టు: నూరత్ వద్దనుంచి కర్రపారా వరకు ఇంకా అవతల 50 మైళ్లవరకు నది ప్రయాణానుకూలం అవుతుంది.

బీహార్ పశ్చిమ బెంగాలులోని దామోదర లోయ ప్రాజెక్టు: హుగ్లీలోంచి రాణీగంజ్ బొగ్గుగనులవరకు ఒక కాలవ తీయబడుతుంది.

తూర్పుకోస్తాను యెకాయెకిన కాలవల ద్వారా పడమటి కోస్తాతో కలపడానికి వీలున్నదని విషయజ్ఞులభావం. ఇదేగాక అస్సాంకు పశ్చిమబెంగాలుతో జలమార్గాన కలపాలని కూడా ఒక ఆలోచనవుంది.

జూలై నెలాఖరుకు ఓటర్ల పట్టీల ప్రచురణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ఈఏడాది జూలైనెలాఖరుకు దేశంలోని అన్నిరాష్ట్రాలలో ఓటర్ల పట్టికలు తయారుచేయడం పూర్తి అవుతుందని భారతప్రభుత్వ న్యాయశాఖామంత్రి డా॥ బి. ఆర్. అంబేద్కర్ నేడు పార్లమెంటులో ప్రకటించారు. పంజాబ్‌లో ప్రాథమిక పట్టికల ప్రచురణ మార్చినెల ప్రారంభంలో జరుగుతుందనికూడా ఆయన తెలియపరిచారు.

'ఆటంబాంబు ప్రయోగిస్తామని బెదిరించాలి'

అమెరికారు థామస్ డ్యూయీ సలహా

న్యూయార్కు, ఫిబ్రవరి 13: ప్రపంచంలో తోడుపడుతున్న పారిశ్రామికులను వదులుకొని, అమెరికా ఏకాంత విధానాన్ని అనుసరించడం ఆత్మహత్యా సదృశమని థామస్ డ్యూయీ నేడు ఉపన్యసించారు.

అమెరికా పూర్వం అనుసరించిన మన్రో సిద్ధాంతాన్ని ప్రపంచ వ్యాప్తంగా అనుసరించాలని, రష్యాహద్దులోని వక్రిస్తే యుద్ధానికి దిగి తీరాలని ఆయన సూచించారు. ఆఖరుగా అట్లాంటిక్ రాజ్యాలు, గ్రీసు, టర్కీ, స్పెయిన్, యుగోస్లావియా, ఈజిప్టునుంచి పైనాడాకా వున్న ముస్లిం రాజ్యాలు వున్నాయని ఆయన అన్నారు. ఇందులో వేటి మీద రష్యాయుద్ధానికి దిగినా అమెరికా యుద్ధంలోకి దిగాలని డ్యూయీ సూచిం.

అలాగు కొరియారక్షణలో తనకు అంతగా ప్రమేయంలేదని అమెరికా ముందు అనుమేమోరి ప్రాచ్యంలో ఈ విషమపరిస్థితికి దారితీసిందని డ్యూయీ అన్నారు. అట్లా అనివుండకపోతే, స్టాలిన్‌కొరియాలో ఈ ఎత్తుగడలకు దిగివుండేవాడు కాదనిఆయన భావిస్తున్నారు. మనం ఏదో ఏదో చిన్న అవకాశం కల్పిస్తూ వుంటాం. అందులో నియంతలు దూరి కూర్చుంటున్నారు. ఇక ముందు అట్టి తప్పటడుగులు పనికిరావు అనిఆయన హెచ్చరించారు. చైనాలో గూడా ఛాంగ్‌కైషేక్‌ను అమెరికా కాదనడం వల్లనే కమ్యూనిస్టులకు అక్కడ పెత్తనం లభించిందన్నారు. అట్లాంటిక్ రాజ్యాల విషయంలో అమెరికా గట్టిగా వుంది. గనుక అక్కడ ఒక్క చోట గూడా కొరియాలు సంప్రాప్తం కాలేదన్నారు. గ్రీసును, టర్కీని గూడా అట్లాంటిక్ రాజ్యాలలో చేర్చాలని, ఇరాన్ ఇరాక్, ఇజ్రాయిల్, సౌదీ అరేబియాల మీద రష్యా దాడిచేస్తే ఏమిచేయాలో అమెరికా ఆలోచించాలని, ఆయన సూచించారు.

అటంబాంబులు అమెరికాదగ్గర వున్నన్ని రష్యాదగ్గర లేకపోవడమే రష్యా ఇంతవరకు యుద్ధానికి దిగకపోవడానికి కారణంఅన్నారు. అటంబాంబుచే ఇంతవరకు శాంతిని కాపాడుతూవస్తున్నదన్నారు. స్పెయిన్‌ను బర్లేరియాలు అమెరికాతరఫున వుండేటట్లు చూడటం అవసరమన్నారు. ఎవరుఅమెరికా స్నేహితులో, ఎవరుకారో తేల్చుకోవడం ముఖ్యమని గూడా ఆయన హెచ్చరించారు. ముస్లిం రాజ్యాలను గూడా అమెరికాప్రక్కకు చేర్చుకోవడం అవసరమన్నారు.

కెనడా రక్షణనిర్మాణ కార్యక్రమ వివరాలు

160 కోట్ల డాలర్ల వ్యయం

లండన్, ఫిబ్రవరి 13: ఉత్తర అట్లాంటిక్ సంధి దేశాల ప్రతినిధులు నిన్న లండన్‌లో సమావేశం జరిపారు. ఈ సమావేశానికి కెనడా తన పునరాయుధధారణ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలియపరచింది.

ఈ కార్యక్రమాన్ననుసరించి కెనడా ఇతోధికంగా కృషి చేయనున్నట్లు తెలుస్తున్నదనీ, ఇది దేనకు చాలా సంతోషకరంగా ఉన్నదనీ సమావేశానికి అధ్యక్షత వహించిన అమెరికా ప్రతినిధి ఛార్లస్ స్పోఫార్డు ప్రకటించారు.

కెనడా కార్యక్రమంలో ఇలా ఉన్నది:- (1) అట్లాంటిక్ సంధి సభ్యదేశాలయిన యూరపు రాజ్యాలకు బ్రిటన్ తయారుచేసే రకానికి చెందిన యుద్ధ పరికరాలను కెనడా ఇక ముందుకూడా సరఫరా చేస్తుంది. (2) జనరల్ ఐసెన్‌హోవర్ అధిపత్యంక్రింద ఒక రెజిమెంటుసైన్యాన్ని ఉంచుతుంది. (3) కెనడారేవుల రక్షణలను పూర్తిచేస్తుంది. కెనడాకు ప్రస్తుతం 100 యుద్ధనౌకలు ఉన్నవి. (4) కెనడా విమాన బలాన్ని 40 స్క్వాడ్రనులకు పెంచడమౌతుంది. అదనంగా మరి 3,000 విమానాలను సైన్యంలో చేర్చడం జరుగుతుంది. వాటిలో 11 స్క్వాడ్రన్సును జనరల్ ఐసెన్‌హోవర్ అధికారంక్రింద ఉంచుతారు. (5) వచ్చే ఆర్థికసంవత్సరంలో రక్షణవ్యయం 160 కోట్ల డాలర్లు ఉంటుంది. ఆ తరువాత మరిమూడు సంవత్సరాలవరకు 500 కోట్ల డాలర్లు వ్యయపరచడం జరుగుతుంది. (6) బెల్జియంకూడ వలెనే లక్షెంబర్గుకుకూడా తగిన్నులు సరఫరా చేస్తుంది.

ఈ ప్రతినిధులు తిరిగి బుధవారంనాడు సమావేశమౌతారు.

ఆస్ట్రేలియాలో శ్వేతజాతులతో సమాన హక్కుకోసం ఆందోళన

డార్విన్, ఫిబ్రవరి 13: ఆస్ట్రేలియాలో ఆదిమవాసులకు శ్వేతజాతులతో సమానంగా హక్కులూ ఓటుహక్కు ఇవ్వాలని ఆందోళన చేస్తున్నందుకు ఫ్రెడ్ నాడ్పూర్ అనేఆదిమవాసిని ప్రభుత్వం ఆలిస్ స్ప్రింగ్స్ అనే ఒక ఎడారిలోని కుగ్రామానికి నిర్వాసం చేసింది.

బొంబాయి రాష్ట్రంలోని కర్రపారా ప్రాజెక్టు: నూరత్ వద్దనుంచి కర్రపారా వరకు ఇంకా అవతల 50 మైళ్లవరకు నది ప్రయాణానుకూలం అవుతుంది.

బీహార్ పశ్చిమ బెంగాలులోని దామోదర లోయ ప్రాజెక్టు: హుగ్లీలోంచి రాణీగంజ్ బొగ్గుగనులవరకు ఒక కాలవ తీయబడుతుంది.

తూర్పుకోస్తాను యెకాయెకిన కాలవల ద్వారా పడమటి కోస్తాతో కలపడానికి వీలున్నదని విషయజ్ఞులభావం. ఇదేగాక అస్సాంకు పశ్చిమబెంగాలుతో జలమార్గాన కలపాలని కూడా ఒక ఆలోచనవుంది.

జూలై నెలాఖరుకు ఓటర్ల పట్టీల ప్రచురణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ఈఏడాది జూలైనెలాఖరుకు దేశంలోని అన్నిరాష్ట్రాలలో ఓటర్ల పట్టికలు తయారుచేయడం పూర్తి అవుతుందని భారతప్రభుత్వ న్యాయశాఖామంత్రి డా॥ బి. ఆర్. అంబేద్కర్ నేడు పార్లమెంటులో ప్రకటించారు. పంజాబ్‌లో ప్రాథమిక పట్టికల ప్రచురణ మార్చినెల ప్రారంభంలో జరుగుతుందనికూడా ఆయన తెలియపరిచారు.

నేపాల్ స్వాతంత్ర్యసమరం భారతదేశ సహాయం

కొయిరాలా కృతజ్ఞత

పాట్నా, ఫిబ్రవరి 13: నేపాలు స్వాతంత్ర్యపోరాటములో భారతప్రజలు చేసిన సహాయమునకు హృదయపూర్వకముగు కృతజ్ఞతలు వెల్లడించు ప్రకటన నొకదానిని నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎమ్. పి. కొయిరాలాగారు నేడు గావించిరి. నేపాలు ప్రజలకు స్వాతంత్ర్యతెచ్చుటలో కలిగించు ఇట్టి సహాయము జరిగియుండని యెడల తమ ఉద్యమము జయప్రదమై యుండెడిది కాదని శ్రీ కొయిరాలాగారనియున్నారు. నేపాలు సమస్య పరిష్కారమునకు భారతప్రభుత్వము వారును, ముఖ్యముగా పండిత నెహ్రూగారును చేసిన సహాయమునకు శ్రీ కొయిరాలాగారు కృతజ్ఞతవల్లడించుచున్నారు. తమలో చాలామంది భారత స్వాతంత్ర్య పోరాటములో పాల్గొనియుండిరని, అందుకు తాము గర్వించుచుండిరని ఆయన చెప్పెను తమ కష్టకాలములో భారత ప్రజలు తమకు సహాయము చేయుట సహజమేననుచున్నారు. భారతప్రజల సహాయమును తాము ఎన్నడు మరువరనుచున్నారు. నేపాలు భవిష్యత్తుకు యూపాసంగటలో భారత మిత్రుల శుభాకాంక్షలు తమకెంతేని, యవసరమనుచున్నారు. భవిష్యత్తు విషయమై ఆశాపూర్ణులుగా తాము నేపాలు తిరిగి వెళ్లుచున్నారని, తమపై గొప్ప బాధ్యత పడినదని, ఈబాధ్యతను నిర్వర్తించుటకు అందరు కలిసి సర్వశక్తుల కృషిచేయుట అవసరమని శ్రీ కొయిరాలాగారు చెప్పుచున్నారు.

రాజా త్రిభువన వీరవిక్రమునికిని, ఆతని పరివారమునకును స్వాగతమొసంగుటకు గాను శ్రీ కొయిరాలాగారు ఫిబ్రవరి 15 తేదీ ఇతర నేపాలీ కాంగ్రెసు నాయకులతో సహా భాట్మాండూకు బయలుదేరి వెళ్లుచున్నారు.

'త్రిభువన మహారాజాకు స్వాగతం ఇవ్వండి'

నేపాల్ ప్రజలకు ప్రధాని ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: నేపాల్ మహారాజా త్రిభువన వీరవిక్రమ్ షాగారు తమ కుటుంబంతో వచ్చినప్పుడు సంస్థాన ప్రజలందరూ వారికి హృదయపూర్వక స్వాగతం చెప్పవలసిందని ఆదేశిస్తూ నేపాల్ ప్రధాని నేడు ఒక ప్రకటన చేశారు.

మద్రాసు స్పీకర్ రూలింగ్

చలపతిరావుగారి విమర్శ

లక్నో, ఫిబ్రవరి 13: శాసనసభ విచారణలోనున్న కార్యక్రమము విషయమై పత్రికలువ్యాఖ్యానించుట శాసనసభాధికారములకు భంగకరమని మద్రాసు ఎసెంబ్లీ స్పీకరుగారిచిన నిర్ణయము విపరీతమైనదని, ఎంత మాత్రము సరియైనదికాదని, సమర్థనీయముకాదని నేపాల్ హైకోర్టు సంపాదకుడును, భారతపత్రికారచయితల సంఘాధ్యక్షుడును అగు శ్రీ ఎమ్. చలపతిరావుగారు ఒక ప్రకటనలో చెప్పుచున్నారు. ఈ నిర్ణయమును ఇతర స్పీకర్లు అనుసరించేయెడల పత్రికల నోరు సంపూర్ణముగా కట్టివేయబడినదగునని శ్రీ చలపతిరావుగారు చెప్పుచున్నారు. ఈసమస్యపై పత్రికా రచయితృ సంఘములు తమ అభిప్రాయమును ఉద్ఘాటించి ప్రజా ప్రతినిధి ప్రభుత్వసత్సూత్రములపై నాధారపడు పత్రికల హక్కులు ఆహుతికాకుండా చూడవలెనని శ్రీ చలపతిరావుగారు కోరుచున్నారు. మద్రాసు ఎసెంబ్లీ స్పీకరు ఉల్లేఖించిన ప్రమాణములు చాలా దుర్బలమైనవని, కొమన్సు అభిప్రాయమునుగాని, కొమన్సు స్పీకరుఅభిప్రాయమును గాని ఆయన ఉల్లేఖించలేదని, కొమన్సు సమస్తా అభిప్రాయమును ఉల్లేఖించెనని ఇది కేవలము విపరీతమని చెప్పుచున్నారు.

దేశబంధు గుప్తగారి అధిక్షేపణ

ఢిల్లీ, ఫిబ్రవరి 14: అఖిలభారత పత్రికా సంపాదక మహాసభ అధ్యక్షులగు దేశబంధు గుప్తగారు నేడు ఇట్లు ప్రకటించిరి:—

శాసనసభలో చర్చయందున్న అంశమును గూర్చి స్వతంత్రపత్రికలో విమర్శించుచు వ్రాయుట లేస్స అనిన్ని అట్టి వ్యాఖ్యానములు చర్చలో వున్న అంశములను గూర్చి చేయుటవల్ల శాసనసభలో జరుగనున్న వోటింగునకు భంగముకలుగునని యు మద్రాసులోని స్వతంత్రపత్రికా సంపాదకులను మద్రాసు అసెంబ్లీ సభాధ్యక్షుడు మందలించెను. ఆ శాసనసభలో చర్చింపబడుచున్న ఆ ప్రత్యేక విషయమును గూర్చి నేను ప్రస్తావించుటలేదు. కాని శాసన సభలో చర్చింపబడే విషయముల గూర్చి పత్రికలు విమర్శించి శాసన సభ్యులు ఏ విధంగా తమ వోట్లు యివ్వవలెనో సూచిస్తూ ప్రజాభిప్రాయమునకు దారిచూపుట పత్రికల కర్తవ్యము. ఈవిషయమును కొరు అని మద్రాసు అసెంబ్లీ స్పీకరు త్రోసివేయడని నా అభిప్రాయము. కాని మద్రాసు అసెంబ్లీ స్పీకరు వల్లడించిన అభిప్రాయ నిర్ణయమునుబట్టి పత్రికా సంపాదకులు శాసన సభలలో చర్చింపబడే విషయాలను విమర్శింపరాదేమో యనెడి ఆందోళన చెందుచున్నారు. కనుక, అట్టి ఆందోళనను తొలగించుటకు మద్రాసు అసెంబ్లీ స్పీకరు త్వరలోనే ప్రయత్నించగలరని ఆశిస్తున్నాను.

నిరాయుధీకరణకు కమిషన్

న్యూయార్కు, ఫిబ్రవరి 13: ఒక కొత్త "నిరాయుధీకరణ సంఘాన్ని" స్థాపించే విషయం చర్చించడానికి జనరల్ అసెంబ్లీ డిసెంబర్‌లో 12 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రేపు సమావేశమై అణుశక్తి సంఘాన్ని, సాధారణ ఆయుధాల కమిషనును ఏకీకరించే విషయం చర్చిస్తుంది.

పాకిస్థాన్ ఇండోనేషియా స్నేహ ఒడంబడిక

కరాచీ, ఫిబ్రవరి 13: పాకిస్థానూ ఇండోనేషియా జకార్తాలో వచ్చేవారం స్నేహ ఒడంబడిక ఒకటి చేసుకొంటాయి.

సూయజు కాల్వరక్షణ: నెహ్రూ అభిప్రాయం

పార్లమెంటులో కేస్కార్ ప్రకటన

ఢిల్లీ, ఫిబ్రవరి 14: ఇండియా ప్రభుత్వ విదేశాంగ శాఖ ఉపమంత్రియగు డాక్టర్ బి. వి. కేస్కర్‌గారు నేడు ఇండియా పార్లమెంటులో ప్రశ్నోత్తర సమయములో ఇట్లు చెప్పిరి:

పండిత నెహ్రూగారు ఇంగ్లండు నుండి ఇటీవల ఇండియాకు తిరిగి వచ్చు చుండినా, మార్గమధ్యంలో ఈజిప్టులో కైరో నగర విమానాశ్రయమందు అర్ధరాత్రివేళ దిగి కొంచెసేపు అక్కడ వుండిరి. ఆ సమయంలో పత్రికా ప్రతినిధులు కొందరు ఆయనను కలిసికొని ప్రశ్నించగా వారి ప్రశ్నలకు సమాధానం చెప్పవు ఇట్లనెను: విదేశీయుల సేనలు ఏ ప్రాంతంలో ఉండినప్పటికీ అవటినుండి ఆ విదేశీసేనలు తొలగింపబడవలసినదే. కనుక సూయజు కాల్వ వద్దనున్న బ్రిటిషు సేనలు కూడా తొలగి పోవలసిందే. కాని, అందుకు బ్రిటిషువారు సమ్మతింపజాలనటు వంటి క్లిష్టమైన అంతర్జాతీయ పరిస్థితులు బహుశః అడ్డు వచ్చుచున్నవి.

పండిత నెహ్రూగారు అవిధంగా అప్పుడు చెప్పిరి. కాని అక్కడ బ్రిటిషు సేనలు ఉండుట అనివార్యమని నెహ్రూ చెప్పినట్లుగా పత్రికలలో తప్పుగా ప్రకటింపబడెను.

పాకిస్థాన్ సుహృద్భావ రాయబారవర్గం

నెహ్రూతో సంభాషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: పశ్చిమ పాకిస్థానునుండి యిచ్చటకువచ్చిన సుహృద్భావ రాయబారవర్గము వారు నేడు ప్రధాని పండిత నెహ్రూగారిని దర్శించి అరగంటసేపు మాట్లాడిరి. పాకిస్థానులోను, భారతదేశములోను అపహృత స్త్రీలను చెరనుండి విడిపించు కృషిని తీవ్రతమము గావించు ఉద్దేశ్యముతో తాము భారతదేశము వచ్చినట్లు ఈరాయబార వర్గమువారు పండిత నెహ్రూగారితో చెప్పిరని తెలియుచున్నది. తరువాత ఢిల్లీ రాష్ట్రీయకాంగ్రెస్ సంఘమువారాసంగిన విందులో రాయబారవర్గ సభ్యులు ముగురు ఉపన్యసించుచు అపహృతస్త్రీలను చెరనుండి విడిపించు కృషిని సర్వశక్తుల సాగింప తాము కృతనిశ్చయులై యుండిరని చెప్పిరి. ఈసభలో రాయబారవర్గ నాయకుడు షేక్ సాదికుల్‌హసన్, బేగమ్ సికందేరాబాబర్, మరియొకరు ఉపన్యసించిరి. అపహృతస్త్రీలను చెరనుండి విడిపించు కర్తవ్యమును భారతస్త్రీలు చేపట్టవలెనని బేగం సికందేరా కోరెను. ఈరాయబార వర్గములో ఆగురు సభ్యులు కలరు.

రాజకీయ బాధితులకు వయఃప్రమాణ సౌకర్యం

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: కేంద్రప్రభుత్వ ఉద్యోగాలకు మనుషులను చేర్చుకొనే విషయంలో రాజకీయబాధితులకు ఇచ్చియుండిన వయః ప్రమాణసౌకర్యాన్ని ఇంకొక యేడు పెంచినట్లు హోం మంత్రివర్గంవారు ఇవాళ ప్రకటించారు.

1950 డిసెంబరు 31 తేదీ లోపల ఏ పరీక్షకైనా సరే ఒకసారి మాత్రమే కూర్చోవడానికి ఇదివరకవకాశం ఉండేది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాతివిద్వేష విధానం

మరొకబిల్లు ప్రతిపాదన

కేప్‌టౌన్, ఫిబ్రవరి 12: దక్షిణాఫ్రికాలోని కేప్, నేటాల్ రాష్ట్రాలలో ఆఫ్రికేతర రంగుజాతుల ప్రాతినిధ్యనియమాలను సవరిస్తూ యూనియన్ ప్రభుత్వం ఒక బిల్లును తయారు చేసినది. దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి కేటాయింపు కార్యక్రమంలో ఇదొక ఘట్టం.

ఈ బిల్లు ననుసరించి, కేప్, నేటాల్ రాష్ట్రాలలో ఇంతవరకూ ఆఫ్రికన్ ప్రజలతో కలిసి వోటుచేస్తున్న రంగుజాతి ప్రజలు వేరే వర్గంగా చీలదీయబడ్డారు. కేప్‌రాష్ట్ర శాసన సభకు ఇంతవరకు ఇద్దరు రంగుజాతి ప్రతినిధులను ఎన్నుకొనటానికి అధికారం కలిగిఉన్న రంగుజాతి ప్రజలు ఇకనుంచీ తెల్లజాతి వ్యక్తులనే ప్రతినిధులుగా ఎన్నుకోవలసిఉంటుంది.

విందుకువచ్చినవారిపై పోలీసులదాడి

అంబాలా, ఫిబ్రవరి 10: ఈ వూళ్లో 7 రోజుల పూజా పురస్కారాల అనంతరం చివరిరోజున అతిథులంతా కలిసి ఒకచోట విందుకు కూచోబోతూవుండగా పోలీసులు ఆ సమయానికి అక్కడ దాడిచేసి అహేతుక దుర్వినియోగం నేరంకింద ఆ సంతర్పణ ఏర్పాటు చేసినవారిని ఇద్దరిని అరెస్టుచేశారు. అతిథులు ఎక్కడివా రక్కడ సిద్ధాన్నం వదిలేసి లేచి పారిపోయారు. పోలీసులు బోలెడంత తీపిపరుకు, పూరీలు దళములు పరుచుకున్నారు.

తూర్పు బెంగాల్ ప్రభుత్వ నష్టపరిహారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: తూర్పు బెంగాలులోని పావన సత్సంగ ఆశ్రమాన్ని, అక్కడ వున్న ముద్రణాలయాన్నీ స్వాధీన పరుచుకున్నందుకు తూర్పు బెంగాలు ప్రభుత్వం రు. 1,32,450ల పరిహారం ఇవ్వడానికి సమ్మతించిందనీ, పోతే యీ మొత్తాన్ని ఇంకా చెల్లించలేదనీ కేస్కార్‌గారు నేడు పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

సర్దార్ పటేల్ స్మారక చిహ్నం

గ్వాలియర్, ఫిబ్రవరి 13: సర్దార్ వల్లభాయ్‌పటేలు స్మారక చిహ్నంగా విద్యార్థులకు వసతిభోజనగృహాలు నిర్మించగలందులకై 2 లక్షల రూ. నిధి సేకరించాలని లష్కర్ పట్టణ కాంగ్రెసు కమిటీ నిశ్చయించింది.

16—2—51 శుక్రవారము గొప్ప ప్రారంభము.

మద్రాస్ అశోక్ టాకీస్‌లో

రోజూ 3 ఆటలు: మ. 3-15,
సా. 6-15, రా. 9-30 గం.లకు.

"మనుషులు" ప్రాధాన్యతగల్గుయిన బాంబ

డిటెన్షన్ చట్టసవరణ. పార్లమెంటులో చర్చ

దాక్షిణ్యం చూపుతున్నదని ఇరువురుసభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: ప్రివంటివ్ డిటెన్షన్ సవరణ బిల్లుపై పార్లమెంటులో ఈ రోజున జరిగిన చర్చలలో, ఈబిల్లు చాల ఎక్కువ దాక్షిణ్యం చూపుతున్నదనే అనుమానాన్ని ఇరువురు సభ్యులు వెలిబుచ్చారు. ఈబిల్లుపై ఇప్పటికి మూడురోజులుగా చర్చ జరుగుతున్నది.

పెరోల్ పై విడిచి పెట్టబడిన కమ్యూనిస్టులు అదృశ్యులై, రహస్యంగా తమ చర్యలు కొనసాగించవచ్చునని హైదరాబాదు ప్రతినిధి శ్రీ ఎమ్. సి. రెడ్డి చెప్పారు.

పెరోల్ సౌకర్యం 'విద్యావంతులకు' కల్పించకూడదని బీహారు సభ్యుడు తాజముల్ హుస్సేన్ వాదించారు.

ఇండియాలో కమ్యూనిజమ్ 'కాడీయిజమ్' గాపరిణమించినదని మద్రాసు ప్రతినిధి శ్రీ ఎ. ఎమ్. రత్నస్వామి విమర్శించారు.

శ్రీమతి సుచేతా కృపాలనీ ఇలా చెప్పారు: "పాంథిక విద్రోహశక్తులను అణచివేయవలసినదే. కాని, అందుకు సాధారణమైన చట్టాలు సరిపోవా? ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలలోను, శిక్షాస్మృతిలోను ఈ లోపం లేదు. వాటిని అమలుపరుస్తున్న ప్రభుత్వం లో ఉన్నది."

సవరణ బిల్లును ప్రతిఘటిస్తూ ఒరిస్సా పోషలిస్టు సభ్యుడు శ్రీ సారంగధర్ దాస ఇలా అన్నారు:- "ప్రివంటివ్ డిటెన్షన్ చట్టాన్ని కమ్యూనిస్టులపైనే కాక, రాజ్యాంగ పద్ధతుల ద్వారా కృషిచేసే సోషలిస్టులపై కూడా ప్రయోగించడం జరిగింది."

దొంగబజారు వ్యాపారస్థుల విషయంలో ప్రివంటివ్ డిటెన్షన్ చట్టంకాక ఇతర చట్టాలను ఉపయోగించాలని శ్రీ కె. హనుమంతయ్య సూచించారు.

కమ్యూనిస్టుల విషయంలో ఎంతో కఠినంగా వ్యవహరిస్తున్నారో, అంతే కఠినంగా దొంగబజారు వ్యాపారస్థులపై కూడా ఈ చట్టాన్ని ప్రయోగిస్తే ఈ చట్టంపై విమర్శలు తగ్గిపోతాయని సర్దార్ భూపేంద్ర సింగుమాన్ వాదించారు.

తాజముల్ హుస్సేన్, శ్రీ అలగేశన్, శ్రీ ఎ. పి. సిన్హాలుకూడా సవరణ బిల్లును బలపరిచారు.

తిరువాన్కూరు-కొచిన్ సమాఖ్య ప్రతినిధి శ్రీ ఆర్. వేలాయుధన్ బిల్లును ప్రతిఘటిస్తూ ఇలా చెప్పారు:- "ప్రివంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద మా సమాఖ్యలో అమాయక ప్రజలను నిర్బంధంలోఉంచి, హింసించడం జరిగింది."

శ్రీ వేలాయుధన్ ఆరోపణలను చాల మంది సభ్యులు అభినందించారు. వారి ఆక్షేపణలకు సమాధానంగా శ్రీ వేలాయుధన్ ఇలా వివరించారు:- "ఈ నాడు నా ఆరోపణ ప్రాతిపదికపై నా ప్రసంగానికి అడ్డు తగిలి, నా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైనారని ఎన్నుకొనరు. ప్రజలను నిర్బంధించి ఉంచే అధికారం ప్రభుత్వానికి ఇస్తే నిశ్చయముగా రాజ్యం ఏర్పడుతుంది."

లోపలో అమలులో ఉన్న సామాన్య మైన చట్టాలనే ప్రభుత్వం దుర్వినియోగం చేసి, నిరంకుశంగా ప్రవర్తిస్తున్నప్పుడు, అదిప్రభుత్వానికిడిటెన్షన్ చట్టం ద్వారా మరింత ఎక్కువ అధికారం కల్పించడం అపాయకరమని కూడా శ్రీ సారంగధరదాస్ విమర్శించారు.

శ్రీమతి సుచేతాకృపాలనీ ఇంకా ఇలా విమర్శించారు:-

"ప్రాథమిక స్వాతంత్ర్యాలన్నిటిలో వ్యక్తిస్వాతంత్ర్యమే అత్యంత ప్రధానమైనది. దేశ స్వాతంత్ర్యం రక్షించవలసిన మహా అవసరం కలిగినప్పుడే వ్యక్తిస్వాతంత్ర్యానికి భంగకరమయిన చట్టాలు చేయవచ్చు. కాని, శాంతి కాలంలో రాజ్యాంగచట్టానికి విరుద్ధంగా వ్యవహరించలేము.

"కమ్యూనిజమ్ వ్యాప్తికి కలకారణాలు తొలగించాలి. తుపాకులతో కమ్యూనిజమ్‌ను నిరోధించటానికి ప్రయత్నించడం నిరర్థకం. నిర్బంధంలో ఉంచబడిన వ్యక్తులకు వారి నిర్బంధానికి గల కారణాలను తెలియపరచకపోతే సలహాసంఘంవల్ల వారికేమి న్యాయం జరుగుతుంది?"

నిర్బంధంలో ఉంచడానికిగల కారణాలను నిర్బంధితులకు తెలియపరచాలని సర్దార్ భూపేంద్రసింగుమాన్ కూడా సూచించారు.

పుగాకుజేరన్‌లో అగ్నిప్రమాదం

గారిజేబిపేట గ్రామకాపురస్తులు చారు గుళ్ల రామయ్యగారు యీ నెల 8 వ తేదీన వర్జీనియా పొగాకును కాల్చేందుదుంపగా పొగాకుకర్ర జారిపడినందున చేనవు పొగాకు పరశురామప్రతీతిఅయినట్లు, మూడువేల రూ.ల వరకు నష్టంఏర్పడినట్లు తెలియవచ్చినది.

'కొద్ది ఏళ్లలోనే రామపాద సాగర్ నిర్మాణం జరగవచ్చు'

నిరాశ అనవసరమని రామమూర్తిగారి అభిభాషణ

అమలాపురం, ఫిబ్రవరి 13: ప్రాంతీయ వ్యవసాయోత్పత్తి శాఖాగౌరవ కమీషనర్ శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు, అమలాపురం మునిసిపల్ ఉన్నత పాఠశాల పత్రికకు సమాధాన మివ్వవలసి, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణం మరికొన్ని యేండ్లు పట్టవచ్చు, అయినా, అంగ్రులు నిరాశ పడవలసిన పని లేదు అని చెప్పారు.

రామమూర్తిగారు, నిన్న మధ్యాహ్నం 1 గంటకు యిక్కడికి వచ్చారు. వీరితోపాటు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆఫీసర్ కె.నరసింహంగారు, వ్యవసాయశాఖ అసిస్టెంట్ ఉద్యోగి (కాకినాడ) జి. వి. రత్నంరావుగారు, రెవిన్యూడివిజనల్ ఆఫీసరు తదితరులు గూడ యిచటికి వచ్చిరి. వీరంతా ట్రావెలర్స్ బంగళాలో మకాం చేసిరి.

సాయంత్రం 5 గంటలకు రైతుసంఘ యాజమాన్యమున బోర్డు హైస్కూలులో బహిరంగ సభ జరిగినది. పేరూర్ జమీందారు కె. వి. బి. రామర్స్ సభకు అధ్యక్షత వహించిరి.

బి. యస్. శాస్త్రిగారు, రామమూర్తి గారిని సభికులకు పరిచయం చేయుచూ, రామమూర్తి గారు నిర్వహించిన గొప్ప గొప్ప పదవులను, వారి ప్రతిభా విశేషాలను ఉన్నడించి, తుంగభద్ర, మాచ్ ఖండ్ రామపాదసాగర్ మున్నగు ప్రాజెక్టులు వారు సంకల్పించినవేనని తెలిపిరి. ఇటువంటి మేధాశాలి విజ్ఞానము, అనుభవము దేశసేవకు వినియోగ పడకుండా ఉండుట దురదృష్టమనిరి.

అమలాపురం మునిసిపల్ చైర్మన్ కే. సూర్యనారాయణ గారు పౌరుల తరఫున, బి. వై. సోమయాజులుగారు ఉపాధ్యాయ మండలి తరఫున, కె.వి. బి. రామర్స్ గారు తూర్పు గోదావరి డెల్టా రైతు సంఘము తరఫున సన్మాన పత్రములు చదివిరి.

పురపాలక సంఘము, తదితర సంఘములు తనకు సన్మాన పత్రములు సమర్పించినందుకు కృతజ్ఞత తెలుపుచూ, ప్రసంగవశమున, రామపాదసాగర్ ప్రాజెక్టువిషయం చెబుతూ, అడ్వైజరుగా ఉన్న రోజుల్లో ఆ ప్రాజెక్టునిర్మాణసంకల్పం తమకుఎలా కలిగిందీ తెలిపిరి. "ఈ ప్రాజెక్టునిర్మాణం విషయంలో కేంద్రప్రభుత్వం బహుశ్రద్ధ వహించి ఉన్నది. అయితే ప్రస్తుత ఆర్థికపరిస్థితులలో ప్రాజెక్టునిర్మాణమునకు కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు. ఆంధ్రులు నిరాశపడవలసిన కారణంకన్పించదు" అని అనిరి. రామపాదసాగర్ నిర్మాణంవల్ల దేశగౌరవము, సంపదపెంపొందుటయే గాదు, ఆహారంవిషయంలో మద్రాసు రాష్ట్రము స్వయంపోషకం కాగలదనిరి. తదుపరి, ప్రాంతీయ వ్యవసాయోత్పత్తిశాఖా గౌరవకమీషనర్‌గా ప్రస్తుతం తెలుపనినిరించి చెబుతూ రైతులు ఉన్నంతలో పాదుపుగా గడుపుకోవలెననిరి. తమ ప్రసంగంలో ఈ మూడు ముఖ్యవిషయములను తెలిపిరి:

"కృష్ణ, గోదావరి నదీజలాన్ని శాస్త్రీయ పద్ధతులపై నిల్వచేసి, పాదుపుగా ప్రయోజనకరంగా వినియోగించుకోవలెనని, యిప్పుడు ఈ నదులజలంలో 7% మాత్రమే సానుకు వినియోగపడుతూ మిగతా 93% వృథాగా సముద్రంలోకి పోతున్నదని తెలిపిరి.

వ్యవసాయదారులు క్రమపద్ధతిన యెరువులను ఉపయోగించి, కొద్దిలో గొప్పగా పండించుటకు ప్రయత్నించవలెనని బులాచేసిన యెరువు, ఎకరానికి 8 లేక 8 బస్తాలైనా అదనంగా పండగలదనిరి.

కయ్యమునకు బదులు, కృత్రిమఆహార ధాన్యములను తినుటకు అలవాటుచేసుకోవలెనని, కర్రపెండలం, వేరుశనగనుండి కృత్రిమ ధాన్యం తయారుచేయు ప్రయోగములు ఫలించినవి అనిరి.

ఉపాధ్యాయసంఘ సన్మాన పత్రమునకు సమాధానం చెబుతూ, "మానవుడు స్థబ్బుగాపనిచేయుచుల శక్తిసంపన్నుడనీ, ఉపాధ్యాయులు గూడ, ఉత్తమతరగతి ఇంజనీర్లవలె, విద్యార్థులలోని విశిష్టతను పైకితెచ్చెదరని, కొబట్టి ఉపాధ్యాయులు మానవుని సంబంధించిన ఇంజనీరింగు పనిచేయవలెననిచెప్పిరి.

బి. యస్. శాస్త్రిగారి వందనములతో సభ ముగిసినది. రామమూర్తిగారు రాతి అమలాపురంలోనే గడిపిరి.

మానికొండహైస్కూలు భవనప్రారంభోత్సవము

ఆంధ్రవిద్యార్థులకు గోపాల రెడ్డిగారి హితవు

విజయవాడ, ఫిబ్రవరి 13. విద్యావ్యాప్తి విషయంలో ప్రభుత్వంచేస్తున్న కృషి, ఎట్టి వ్యతిరేక విమర్శలకుగురుకాకుండా ప్రభుత్వంపట్ల ఆదరాన్ని కలిగింపకతప్పదు. ప్రభుత్వం వ్యయపరుస్తున్న మొత్తమేగాక, వదాన్యులు విద్యాలయాలు స్థాపించుటలోనూ చూపుతున్న కీర్తూహలం ఒక నూత్న శకానికి ఆరంభంచిస్తోంది. కాని, మన యువకులు ఎందువల్లనో పైకి ఎక్కి రావటంలేదు. మనవాళ్లు పరిశ్రమించవక, పోటీపరీక్షలలో ప్రతిభావంతులగా నెగ్గకొనివస్తున్న అరవవారిని చూసి ఈర్ష్యపడుతున్నారు-అని అర్థికమంత్రి శ్రీజవాడ 'గోపాలరెడ్డిగారు నిన్న మానికొండలో గోగినేని పిన్నయ్యచౌదరి బోర్డుహైస్కూల్ నూత్న భవనానికి' ప్రారంభోత్సవం చేస్తూ ప్రకటించారు. కార్యక్రమానికి అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో పతాకోత్సవం చేస్తూ నార్ల వెంకటేశ్వరరావుగారు విద్యాలయాలసంఖ్య పల్లెపట్టుల్లో పెరగటంవల్ల విద్యార్థులు పట్టణాలకుపోయి, పూటకూటి మెతుకులుతిని, ఆరోగ్యాన్ని నాశనంచేసుకోకుండా పోతుందన్నారు. తిక్కవరపు రామిరెడ్డిగారు కీ॥ శే॥ గోగినేని పిన్నయ్యగారి శిలావిగ్రహాన్ని ఆవిష్కరించి వారిపేర విద్యాలయం కట్టించినందుకు వారి కుమారుడు గోగినేని వెంకటసుబ్బయ్యగారిని అభినందించారు.

కాకాని వెంకటరత్నంగారు హైస్కూలు భవనంలో బాపూజీ శిలావిగ్రహాన్ని ఆవిష్కరించి, జిల్లాబోర్డువారు ఒకక్షయ ఆసుపత్రిని స్థాపింప నిశ్చయించారని, దానికి వెంకటసుబ్బయ్యగారు పెద్దవిరాళ మిస్తామని వాగ్దానము చేశారని తెల్పారు. వెంకటసుబ్బయ్యగారు ప్రస్తుతి చికిత్సాలయంగూడా స్థాపింప సంకల్పించారనికూడా వల్లడించారు. ఇదే సందర్భంలో వెంకటసుబ్బయ్యగారు తెలుగు భాషాసమితికి రూ 5 వేల విరాళ మిచ్చినట్లు ప్రకటించారు. పెద్దలందరికీ, స్కూలుపాలక సంఘంవారు, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు సన్మానపత్రాలు సమర్పించారు. మానికొండ గ్రామస్థులు గోగినేని వెంకటసుబ్బయ్యగారికి ఒక రజతపేటికను బహూకరించారు. గ్రామకాంగ్రెసువారు గోపాలరెడ్డిగారికి మరొక సన్మానపత్రం సమర్పించారు.

మంత్రిగారి ప్రసంగం

గోపాలరెడ్డిగారు విద్యావ్యాప్తి విషయములో కృష్ణా, గుంటూరు జిల్లాలలో జరుగుతున్న కృషికి జోహారు లర్పించారు. తిండి, శాంతిభద్రతలు, బాటల నిర్మాణం, పంటకాల్వల అభివృద్ధి మొదలైన సౌకర్యాలు సరిగా జరగటంలేదని మాపై ఎట్టి విమర్శలు చేసేవారికి కూడా, విద్యావ్యాప్తి విషయంలో మేము చేస్తున్న కృషి ఫలితంగా ఆదరాన్ని కల్గింపక తప్పదు. కృష్ణా గుంటూరు జిల్లాలలో దాదాపు 180 హైస్కూళ్లు ఉద్భవించాయి. చాలామంది ఆంధ్రరాష్ట్రం పనికపడిందని, కాంగ్రెసు చెడిపోయిందని అంటున్నారు. స్థూలంగాచూస్తే కాంగ్రెసు నాయకుల్లో ప్రజలకు విశ్వాసం పోయిందని ఒప్పుకోవచ్చు. కాని, ఈయుగంవారైనా చదువుకొని పైకొచ్చి మన విద్యాలయాల కృషిని సార్థకం చేస్తారని ఆశిస్తున్నాను. అట్టి విద్యాలయాలను స్థాపించాలని కృషి చేసే వారికి చాలా సహాయం చేస్తున్నాం. మనకు ఆంగ్రులు గొప్పవారు అని ఒక పెద్ద అహంభావం. ఏమిగొప్పో తెలియదు. ప్రక్కనున్న అరవవారితో పోల్చి చూస్తే నిస్పృహ పుట్టుంది. వారు కార్యశూరులు. పోటీ పరీక్షల్లో చురుకుగా నెగ్గుకొస్తారు. నాకు వారంటే ఎంతో అభిమానం. మొన్నటివరకు ఇంజనీర్లందరు అరవలే. మరి మనవారు పనకు ఇంజనీరింగ్ ఎందుకు చదవలేదో తెలియదు. మనకు ప్రస్తుతం ఉన్నది ఇద్దరు ఐ. సి. యస్. అధికారులు. ఐ. ఎ. యస్. లో కూడా ఎక్కువమంది ఆంగ్రులు పోటీలో ప్రవేశించలేదు. ఒక్క దక్షిణ కనరా జిల్లా నుంచి ఎందరోయువకులు ఐ. ఎ. యస్. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. మనవాళ్లు తెలివి తేటలతో సంబంధించిన వాటిజోలికి పోకయెవరో పైకొస్తున్నారని కడుపుమంట పుట్టించుకొంటే ప్రయోజనమేమి? అసెంబ్లీలో ప్రశ్నలువేసి, వ్యాసాలువ్రాసి లాభమేమి? యువకులిల్లి చదువుకోమనండి- శ్రద్ధగా పట్టుదలతో కష్టించమనండి. పైకొచ్చేవాళ్ళని ఎవ్వళ్ళూఆపలేరు. నేను వనకపడ్డవారికి సహాయం చేయాలనుకునేవాణ్ణి. అన్ని వర్గాలకు, జిల్లాలకు పైకివచ్చే అవకాశాలు కల్పించటమే స్వరాజ్యస్ఫూర్తి. కొందరేముందుకు పోతుంటే, వెనకపడ్డవారు ఈర్ష్యపడ్తూ ఉండటంసహజం. గ్రామాల్లోకూడా చదువుకు అవకాశాలు వస్తున్నాయి. కేవలం ప్రభుత్వంమీదేఆధారపడి లాభంలేదు. కొబట్టి కలిగినవారు విద్యాలయాల స్థాపనకు పూనుకోవాలి. త్వరలో— రెండుమూడేళ్ళలో మరణశుంకొలచట్టం వస్తోంది. అప్పుడుకొంత ధనం ప్రభుత్వానికి సంక్రమిస్తుంది. విలిరణకై వినియోగించిన ధనంమాత్రం ప్రభుత్వానికి రాదు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ 11 కోట్లు, అనగా నూటికి 25 వంతులు విద్యావ్యాప్తికి ఖర్చుపెడ్తున్నాం. హరిజనులకోసం కోటి రూపాయలు వెచ్చిస్తున్నాం. ఇంకా, మరుఖర్చు చెయ్యండి అని మిగతా వెనకబడ్డజాతుల వారు అర్థిస్తున్నారు. మరుక్షణమేనిగూర్చి శాసన సభ్యులైనా మాట్లాడిరుకదా. నా సలహా ఏమంటే, లాభాలు సంపాదించండి. కొని, విలిరణకీలుగకండి; మూసన్నులు కూడా సక్రమంగా ఇచ్చేస్తూవుండండి.

కాళేశ్వరరావుగారు ఉపాధ్యాయులుజీతాలు పెరగాలంటూ పోట్లాడిక, పిల్లలఅభివృద్ధికి పాటుపడాలన్నారు. వెంకయ్యగారు పాఠశాల నివేదికను వినిపించారు. విద్యార్థులు చిన్నాటకాలు వేశారు. వేణుగోపాల్ గారు చిత్రప్రదర్శనం ఏర్పాటుచేశారు. మాదల గోపాలకృష్ణయ్య వందనాల్తో కార్యక్రమం ముగిసింది. (స్వ. వి.)

సేల్సుటాక్సు బిల్లు: ఆర్థిక మంత్రి జవాబు

అసెంబ్లీలో చర్చ

ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సేల్సుటాక్సుబిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిచ్చుచూ ఇట్లు చెప్పారి:

ట్రిబ్యునల్ స్వేచ్ఛ ఉండవలెనని మా ఉద్దేశ్యము. ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉన్నంతమాత్రమున స్వభావములో ఏమీ మార్పువుండదని మా ఉద్దేశ్యము. ప్రభుత్వ ఉద్యోగి యెప్పుడూ ప్రభుత్వమునకే అనుకూలముగ ఉంటాడనుకొనుట తప్పు. ప్రభుత్వము ఎప్పుడూ తప్పుచేయుమని మనుకొనుటకూడ సరియైనదిగాదు. ఉద్యోగి ట్రిబ్యునల్ లో ఉంటుంటే ఏమీ తప్పుగాదు. ట్రిబ్యునల్ సభ్యులకు పెద్ద జీతము ఉండవలదనిరి. జీతము ప్రధానమగాదు. అయినా యీ విషయమై ఇంకా తుదినిర్ణయము జరుగలేదు. వైర్మనకు 1500 లు, సభ్యులకు 1200 వరకు ఉండవచ్చును. వీరికి చేతినిండా పనివుంటుందేమో కూడ చూడవలసి యున్నది. ట్రిబ్యునల్ సభ్యులుగ నియమించబడిన ఉద్యోగి తిరిగి డిపార్టుమెంటుకు రాడు. ఇందుకు అనుగుణముగ రూల్సు సవరించుకోవచ్చును. సభ్యులందరు ఈ బిల్లును సమర్థించినందుకు కృతజ్ఞుడనని.

తరువాత క్లాజు 8 వరకు సవరణలు ఏమీ లేనందున ఓటుకు పెట్టగ అంగీకరించబడినవి. క్లాజు 9 కి ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన మాటల సవరణను అంగీకరించిరి.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు మాట్లాడుచు కమర్షియల్ టాక్సు ఆఫీసర్లకు ఇచ్చే అధికారమును ఒక సంవత్సరంవరకు పరిమితము చేయవలెననియు లేనియెడల అధికార దుర్వినియోగమునకు అవకాశము కలుగుననిరి.

లోపములు యెప్పుడు తెలిసినా చర్య తీసుకొనుటకు వీలుగ ఉద్యోగులకు అధికారము, తెలిసిన కొలవ్యవధివుండుట అవసరమని ఆర్థిక మంత్రి చెప్పిరి. అంతట సభవారు క్లాజు 9 ని సవరించినరీతిని ఆమోదించిరి. అనంతరము క్లాజు 10 నుండి 13 వరకు చర్చ ఏమీ లేకుండా అంగీకరించబడెను.

మూడవ ప్రహాత సమయమున శ్రీ వెన్నెల కంటి రాఘవయ్యగారుమాట్లాడుచు ఈడిపార్టుమెంటులో న్యాయ ప్రాబల్యము తిక్కువగ నున్నదనిరి. ప్రభుత్వము పొదుబరీ ఆసామిలతో వ్యవహరించవలేకుండా వున్నదనిరి. నెల్లూరు ఆర్థికపుగనుల వ్యవహారము వీధుల్లో చెప్పకొనుచున్నారనిరి.

శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానమిచ్చుచూ ఆర్థికపుగనుల లెక్కలను జాగ్రత్తగ పరిశీలించుచున్నామనిరి. రాఘవయ్యగారు తెలిపిన వ్యక్తిగత కేసు విషయమై నాకు తెలియదు. అన్యాయము జరిగిన శ్రీ వెంకటసుబ్బయ్యనాయుడుగారు కోర్టుకు అప్పీలుచేసుకొనవచ్చును. ఆయన నాదగ్గరకు రాలేదు. నేను ఏమీ చెప్పలేదు. ఆయనకు అప్పీలు చేసుకొనే అధికారమున్నది. ట్రిబ్యునల్ నియామకముపట్ల సేల్సుటాక్సు పరిపాలన దిట్టమవుతుందని ఆశించుచున్నామని మంత్రిగారు చెప్పిరి. అంతట సభవారు సేల్సుటాక్సు బిల్లును ఆమోదించిరి.

తరువాత సభవారు ఆర్థికమంత్రి ప్రతిపాదించిన సేల్సుటాక్సు నిబంధనల సవరణ ప్రతిపాదనలను ఆమోదించిరి.

మద్రాసు ధర్మాదాయ బిల్లు

అనుమతి యివ్వవద్దని అధ్యక్షునికి జగద్గురు తంతి

ఏలూరు, ఫిబ్రవరి 13: ద్వారకాశారదపీఠాధిపతి జగద్గురు శంకరాచార్య మహారాజు మద్రాసు ప్రభుత్వ దేవాదాయ- ధర్మాదాయ బిల్లుకుఅనుమతియివ్వవలదని కోరుతూ భారత రిపబ్లిక్ అధ్యక్షునికి తంతి విజ్ఞాపన పంపారు. ఈ బిల్లు మతిస్వేచ్ఛను హనన చేయునట్టిదనీ, భారత రాజ్యాంగ చట్టమొసంగిన హక్కులను ఉల్లంఘించు నట్టిదనీ జగద్గురువు తమ విజ్ఞాపనలో చెప్పారు. ఈ బిల్లుకు అనుమతి యివ్వవలదని కోరుతూ, దేశంలో ప్రతివారు సభలు బరిపి, తీర్మానాలను చేసి, వాటిని తంతిద్వారా రిపబ్లిక్ అధ్యక్షునికి పంపవలెనని జగద్గురు శంకరాచార్యుల వారు కోరుచున్నారు.

ఐ. ఎ. ఎస్. ఉద్యోగులు

మన రాష్ట్రమునకు యీ దిగువ ఐ. ఎ. ఎస్. ఉద్యోగులు అసిస్టెంటు కలక్టరులుగ నియమింప బడిరి:-

ఎ. పి. జయరామను (తూ. గోదావరి), కె. వి. రామనాథను (కృష్ణ), టి. ఎస్. శంకరను (ప. గోదావరి), బి. సి. గంగోపాధ్యాయ (చంగల్పట్టు), బి. ఆర్. శాస్త్రి (చిత్తూరు) ఎస్. పి. శ్రీనివాసను (కోయంబత్తూరు) ఎస్.వి.సుందరరామను (బళ్లారి), ఎస్. అనంతకృష్ణన్ (తిరునల్వేలి).

ట్రాన్సుపోర్టు కమిషనరు బి. హనుమంతరావు నాయుడుగారు ఫిబ్రవరి 15-వ తే. నుండి 2 నెలలు సెలవొసంగ బడిరి.

ప్రధాని విశాఖజిల్లా సంచారం

ప్రధాన మంత్రి పి. కుమారస్వామి రాజాగారు 18 వ తే. విశాఖపట్నంకి బయలుదేరి, తిరిగి 20 తే. మదరాసు వస్తారు.

మదరాసు మారుమూలగ్రామాలు వెనుకపడ్డవి క్రొత్తగట్టిన ఈవనింగుబజారు భవనమును 21 వ తే. గౌ॥ కె. చంద్రమౌళిగారు తెరిచెదరు.

కోటరిక్షలు నగర వార్డుకమిటీ ప్రతినిధులకు యీనెల 24 వ తే. మేయరు సివికసన్మాన మిచ్చెను.

ఆగ్నేయాసియాలో అమెరికన్ రాయబారులు

కొలంబో, ఫిబ్రవరి 13: ఆగ్నేయ ఆసియా దక్షిణఆసియా దేశాలలోని అమెరికన్ రాయబారులు మనదేశంలోని నానోఎలియాలో సమావేశం అవుతారని తెలుస్తున్నది.

క్రీడారంగం

కర్నూలుస్కూలు ఆటల పోటీలు

కర్నూలు, ఫిబ్రవరి 13: గత శుక్రవారం నాడు జరిగిన కర్నూలు మునిసిపల్ హైస్కూలు ఆటల పోటీలలో ఫలితము లీ కింది విధముగా నున్నవి.

వీనియర్సు:- 100 గజముల పరుగు 1. కె. నారాయణరావు. 2. జి. రామయ్య, 220 గ, పరుగు 1. జి. రామయ్య, 2. ఎం. వెంకటేశ్వర్లు. అరవైలెలు పరుగు 1. ఆర్. నాగప్ప 2. ఎం. కె. నారాయణరెడ్డి. ఎత్తుదుముకుట 1. రసూల్, 2. కృష్ణమూర్తి. బారుదుముకుట 1. బి. కిషన్ సింగ్, 2. కె. నారాయణ. క్రికెటుబంతివిసరుట 1. ఎం. చిన్నయ్య, 2. ఎస్. లింగయ్య. బల్లెం విసరుట 1. ఎం. చిన్నయ్య, 2. ఎం. కె. నారాయణరెడ్డి. కర్రతో ఎత్తుదుముకుట 1. మోహన్‌రెడ్డి, 2. రసూల్. ఈత 1. ఎం. కె. నారాయణరెడ్డి 2. ఎస్. మోహనరెడ్డి.

ఇంటర్సు:- 100 గ. పరుగు 1. యస్. మహమ్మద్ యామినిస్కియా, 2. ఎస్. అబ్దుల్ ఖాదర్. 440 గ. పరుగు 1. బి. వెంకటస్వామి, 2. టి. సుదర్శనం. అరవైలెలు పరుగు 1. ఎస్. వెంకటేశ్వర్లు, 2. ఎస్. లక్ష్మయ్య ఎత్తుదుముకుట: 1. ఎం. రాధాకృష్ణ. 2. జి. రామకృష్ణ. బారుదుముకుట: 1. బి. వెంకటస్వామి, 2. జి. వెంగన్న. క్రికెటు బంతివిసరుట: 1. ఎస్. ఎ. ఖాదర్, 2. ఎస్. లక్ష్మయ్య. బల్లెం విసరుట: 1. ఎస్. లక్ష్మయ్య, 2. కె. విశ్వేశ్వరరెడ్డి. సైకిలు స్మెమ్మెగా నడుపుట: 1. టి. సుదర్శనం, 2. ఎం. రాధాకృష్ణ. ఈత: 1. ఎస్. మనీర్ అహమ్మద్, 2. బి. శివారెడ్డి.

జూనియర్సు: 100 గ. పరుగు 1. దత్తాత్రేయులు 2. ఎస్. దస్తుమియా 220 గ. పరుగు 1. దత్తాత్రేయులు 2. సి. సుంకన్న 440 గ. పరుగు 1. సి. వెంకటేశ్వర్లు 2, ఎస్. దస్తుమియా. ఎత్తుదుముకుట 1. ఎ. పద్మనాభరావు 2. కె. శంకరరావు బారు దుముకుట 1. బి. శివారెడ్డి 2. ఎస్. వీరన్న క్రికెటు బంతివిసరుట 1. కె. రామన్ 2. కె. పట్టాభిరామ.

పూర్వవిద్యార్థులు: 100 గ. పరుగు. 1. ఎస్. తిరుపతయ్య 2. సంజీవరెడ్డి అరమైలు పరుగు 1. అబ్దుల్ కరీం 2, బాసప్ప.

అధ్యాపకవర్గం 100 గ. పరుగు (45 సం॥ పైబడిన) 1. పి. రామనాథరావు 2. కె. చిన్న సుబ్బారావు (45 సం॥ దిగువబడిన) 1. పి. అయ్యప్ప 2. పి. ఇజయ్య ఈత. 1. బి. అయ్యప్ప 2. షేక్ అహమ్మద్.

ఛాంపియన్ షిప్ మెడల్: సీనియర్సు ఎం. కె. నారాయణరెడ్డి ఇంటర్సు బి. వెంకటస్వామి జూనియర్సు దత్తాత్రేయులు.

మద్రాసు కాస్మాపాలిటన్ క్లబ్బు టెన్నిస్

మద్రాసు, ఫిబ్రవరి 15: మద్రాసు కాస్మాపాలిటన్ క్లబ్బు టెన్నిస్ టూర్నమెంటులో నిన్న జరిగిన ఆటల ఫలితము లిట్లున్నవి:

పురుషులు డబుల్సు ఫైనల్: టి. కె. రామనాథన్, ఆర్. కృష్ణన్‌లు. ఎ. ఇ. వోవన్, ఎ. జె. ఉదయకుమార్‌లను ఓడించిరి. 6-3, 6-2, 6-2.

స్త్రీలు సింగిల్సు ఫైనలు నందు మిస్. కృష్ణమ్మ, మిసెస్ లోబోను 6-4, 6-4. స్కోరుతో ఓడించెను.

ప్రెస్ క్లబ్బు టేబుల్ టెన్నిస్

మద్రాసు ప్రెస్ క్లబ్బు టేబుల్ టెన్నిస్ పోటీయందు బుధవారంనాడుజరిగిన ఆటల ఫలితము లిట్లున్నవి:

సింగిల్సులో జి. జనార్దన్, ఆర్. పార్థసారథిని ఓడించెను.

హాండీకాప్ డబుల్సునందు వి. ఎస్. వెంకట్రామన్, ఎ. శాలనలు, పి. కృష్ణన్, ఎస్. రంగారావులను ఓడించిరి.

మద్రాస్ ఫుట్‌బాల్ పోటీ

మద్రాసు యునైటెడ్ క్లబ్బువారు నడుపుతున్న ఫుట్‌బాల్ టూర్నమెంటునందు బుధవారంనాడు బి. సి. మిల్సుజట్టు, టి. నగర్ ఫుట్‌బాల్ క్లబ్బు జట్టును 4-1 స్కోరులో ఓడించిరి.

బాటింగులో సి. కె. నాయుడు ప్రతిభ

కలకత్తా, ఫిబ్రవరి 14: హోల్కారు జట్టుకు మోహన్ బగన్ జట్టుకు నేడు ఇక్కడ జరిగిన క్రికెటు ఆటలో 52 సం. ల. క్రిందట సి. కె. నాయుడు 31 పరుగులు చేసెను. ఈ స్కోరులో అతడు మూడు 'సిక్సర్లు' (6 పరుగులు) మూడు బౌండరీలు కొట్టెను. ఆట 'డ్రా' అయినది.

తెనాలిలో 1300 మంది టిక్కెట్టులేని ప్రయాణీకులు

రు. 1700 లు వసూలు

తెనాలి, ఫిబ్రవరి 14: గుంటూరు-రేపల్లె రైలులో టిక్కెట్టులేక ప్రయాణము చేయుచున్న 1300 మందిని డిప్యూటీ స్క్వాడ్ ఇన్‌స్పెక్టరు డి. రామమూర్తిగారు తమసిబ్బంది సహాయముతో పట్టుకొని, వారివద్ద రు. 1700/-లు జుల్మానాలు వసూలుచేసిరి. వీరుగాక టిక్కెటులేక ప్రయాణీయము అలవాటు వున్న 125 మందినికూడా పట్టుకొని స్థానిక ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు వద్ద హాజరు పరచిరి. ఒక్కొక్కరికి రు. 10/- మొదలు 40/- వరకు జుల్మానాలు విధించి, వాటిని చెల్లించని పక్షములో 5 వారముల కారాగారవాసమును విధించిరి. (స్వ. వి.)

టిక్కెటులేని ప్రయాణీకులు

మదరాసు, ఫిబ్రవరి 14: నేడుదయంమదరాసు వచ్చే 3 లోకలు రైళ్లు, 2 దూరపు రైళ్లలో టిక్కెట్టు కలక్టరులు ఒకచోట నిలిపి పరిశోధించి 87 మంది టిక్కెట్టులేనివారిని పట్టుకొని జరిమానాలు విధించిరి. 80 పడుల బియ్యం జప్తుచేసిరి.

ఇపుడు ప్రదర్శింపబడుతున్నది

బ్రాడ్వే టాకీసులో (మద్రాసు)

జెమినీవారి మంగళ తెలుగు

మంగళ-పొందు-వెల్లింగ్‌టన్‌లో వచ్చుచున్నది.....

మద్రాసు బ్రాడ్వేలో: రోజూ 3 ఆటలు.

శుక్ర, శని, ఆదివారాలు మ. 2-30, సా. 6, రా. 9-30 గం.లకు

ఇతర రోజుల్లో 2 ఆటలు. సా. 6, రా. 9-30 గం. లకు.

కలకత్తాలో 39 వ సంయుక్త వారము జయప్రదముగా నడచు

ప్రకటన

ఉగాది కి భరతనాట్య సర్టిఫికేట్ కోర్సులు. బాపట్లలో బాలికలకు కరక్, మచిలీపూర్, చీరాల, గరల్‌స్కూల్ టీచర్సుకు డాన్సు టీచర్ కోర్సు. వివరాలడగండి— "నాట్యాచార్య, విజయనగరం."

టెండరు నోటీసు

అనంతపురం జిల్లా బోర్డు ఆఫీసు.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1951-52-వ సంవత్సరమునకు, అనంతపురము జిల్లా బోర్డుకు కావలసిన స్టేషనరీ సామానుల సీల్డు టెండర్లు 15-3-1951-వ తేదీ 3 గంటలలోపల పంపుకోవలెను. టెండర్ల ప్రకటన దరఖాస్తు పైన పంపబడును.

(సం) కే. వేమా రెడ్డి,
ప్రెసిడెంటు.

9-2-1951.

టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లా బోర్డు ఆఫీసు.

తూర్పుగోదావరి జిల్లా బోర్డు యాజమాన్యములో నున్న ముక్తేశ్వరము సెంట్రల్ ఆయుర్వేద ఫార్మసీలో మందులు చేయుటకుగాను 1950-51 సంవత్సరమునకు కావలసిన మందు దినుసులు, మూలికలు వగైరా సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు 28-2-1951-వ తేది సాయంత్రము నాలుగు గంటలవరకు కాకినాడ జిల్లా బోర్డు ఆఫీసులో తీసుకోబడును.

టెండరు నోటీసు, వస్తువుల షెడ్యూలు సప్లయిదారు కోరినమీదట పంపించబడును.

(సం) పి. వి. రమణయ్య,
For తూ. గో. జిల్లా బోర్డు ప్రెసిడెంటు,
కాకినాడ.

10-2-51,

ప్రకటన

సంద్యాల మునిసిపాలిటీ

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1951-52-వ సంవత్సరమునకు కావలసిన యీక్రింద కనుపరచిన సప్లయిలు చేయుటకుగాను సీల్డు టెండర్లు 27-2-1951 తేది సాయంత్రము 4 గంటలవరకు సంద్యాల మునిసిపల్ కమీషనరుగారిచే మునిసిపల్ ఆఫీసుబద్ద తీసుకొనబడును.

1. స్టేషనరీ వస్తువులు సప్లయిచేయుట.
2. పశువుల మేతకు కావలసిన జొన్నగడ్డి, వరిగడ్డి వగైరా సప్లయి చేయుట.
3. కన్సర్వెన్సీకి కావలసిన వస్తువులు.
4. ఎద్దులు జాడీగకు సప్లయిచేయుట.
5. అచ్చుపని చేయుట.
6. [illegible] కిరసనాయిలు సప్లయి చేయుట.
7. పెట్రోమ్యాక్సు లైట్లు వెలిగించుట.
8. వీధి లాంచర్లు, బర్నర్లు, బుడ్లు రిపేరి చేయుట.

షరా: పైకనపరచిన ఒక్కొక్క అయిటము సప్లయి చేయుటకుగాను రుసుము 1-0-0 రూపాయిచొప్పున మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి టెండరు ఫారములు, వివరములు మొదలగు వాటితో సహా పొందవచ్చును.

వి. వి. నాయుడు,
కమీషనరు.
మునిసిపల్ ఆఫీసు, సంద్యాల.

8-2-51.

GOLDEN JUBILEE OFFER.
MADE UNDER SPECIAL INSTRUCTIONS.
EACH GTD. FIVE YEARS

No. 1 — Size 13"
5 Jewels Chrome 32/- Rolled Gold 35/-
7 Jewels Chrome 37/- Rolled Gold 40/-
15 Jewels „ 46/- Rolled Gold 48/-

No. 2 — Size 13"
5 Jewels Chrome 21/- Rolled Gold 35/-
7 Jewels Chrome 33/- Rolled Gold 37/-
15 Jewels „ 45/- Rolled Gold 47/-

No. 3 — Size 11"
5 Jewels Chrome 22/- Superior 24/-
With Radium 24/- Centre Second 25/-
Water Proof 15 Jewels 60/-

No. 4 — Size 13"
5 Jewels Chrome 32/- Rolled Gold 34/-
7 Jewels Chrome 34/- Rolled Gold 36/-
15 Jewels „ 48/- Rolled Gold 56/-

No. 5 — Size 13"
5 Jewels Chrome 24/- Superior 27/-
5 „ Rolled Gold 30/- Superior 32/-
15 Jewels Chrome 45/- Superior 48/-
Eng. Time Piece 24/- Superior Eng. 25/-
Pocket Watch 12/- Superior 15/-

Packing Postage Sales Tax Free.
CARONA WATCH CO,
Post Box No. 6729, Calcutta—7

గనోక్వెస్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

Edited, Printed & Published by
S. Sambhu Prasad at the Andhra Patrika
Press, No. 7, Thambu Chetty St, Madras.

ఇండియాలో తయారైన వస్త్రాలు

విదేశీ వ్యాపారస్థుల ఫిర్యాదులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: ఇండియాలో తయారైన గుడ్డలలో 8 రకాల లోపాలున్నవని విదేశీవ్యాపారస్థులు ఫిర్యాదులు చేస్తున్నట్లు భారతి వాణిజ్యశాఖ సహాయమంత్రి డి. పి. కర్మార్కర్ నేడు పార్లమెంటులో నల్లడించారు.

ఆ ఫిర్యాదులు ఈకింది అంశాలమీద ఉన్నవి:

(1) ఎగుమతిచేసే గుడ్డలు శాంపిల్సుకన్నా నాసిరకంగా ఉన్నవి. (2) పైనవ్రాయబడ్డ మొత్తంకన్నా అసలుగుడ్డ తక్కువగా ఉంటున్నది (3) రంగులు వేయటం చాలా చేతకాని తనంగా జరుగుతున్నది. (4) నేతలోనే ప్రధాన లోపాలు కనిపిస్తున్నవి. (5) ఓడలకు ఎత్తేసరుకు శాంపిల్సును అసలు పంపటమే లేదు (6) బేర్లప్యాకింగ్ అసంతృప్తికరంగా ఉంటున్నది. (7) బేళ్ళమీద అర్థం కాని అనవసర పురుగులు పెట్టటంవల్ల సరుకు చెడవలసిన వాళ్ళకు చేరకుండా పోతున్నది. (8) ముతక, మధ్య రకాల ఎగుమతుల మీద అధిక ధరలు వసూలు చేయబడుతున్నవి."

ఒక సభ్యుడు:—ఈ ఫిర్యాదులు ఎగుమతి దారుల వల్ల వచ్చిన వంటారా?

కర్మార్కర్:—లేదు లేదు. ఎగుమతి దారుల తెలివి తేటలవల్ల వస్తున్నట్లు కనిపిస్తున్నవి. ఈ ఫిర్యాదులు ఎంతవరకు నిజం అన్న విషయమై డాటా టెక్స్‌టైల్స్ ఫండ్ కమిటీ దర్యాప్తు చేసినది. బొంబాయి మిల్లు యజమానుల సంఘం ఎగుమతుల వ్యాపారస్థుల సంఘంతో కలిసి ఎగుమతి తిగాదాలలో ఖచ్చిత ఒప్పందంగా ఉండగల ఖరారు నామాను తయారు చేస్తున్నది. భారతీయ వస్తు నాణ్యతా ప్రమాణాల నిర్ధరణసంస్థ, గుడ్డల ప్యాకింగుకి కొన్ని నియమాలను నిర్ధయించింది.

సహాయ మంత్రి కర్మార్కర్ ఇంకా ఈకింది అంశాలను నల్లడించారు:

"ఎగుమతిచేసేగుడ్డల ధరలమీద కంట్రోలు లేదు. కిందటి రెండు సంవత్సరములలోనూ, విదేశాల్లో ఇండియాగుడ్డలకు గిరాకీ పెరిగింది. విదేశాలుకోరే సరుకునంతటినీ ఇండియా సప్లయి చేయలేకపోతున్నది. 1950 లో ఇండియా 95, 885 రూపాయల విలువగల గుడ్డలను డాలర్ ప్రాంతంనుంచే, 1, 04, 65, 208 రూపాయల సరుకును స్టర్లింగ్ ప్రాంతం నుంచీ తెప్పించింది. ఈఏడు దిగుమతి పూర్తిగ నిలిపివేయబడ్డది. విదేశ నూలుధర ఇండియన్ నూలుధరకన్నా ఎక్కువగా ఉన్నది.

ఇండియా, పాకిస్థాన్ వాణిజ్య సమావేశం

తొలిసంప్రతింపుల ముగింపు

కరాచీ, ఫిబ్రవరి 13: భారతప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఎన్. రాఘవపిళ్ళగారికీ, పాకిస్థాన్ ప్రభుత్వానికి ఆర్థిక విషయాలమీద నడుస్తున్న సంప్రదింపులు ఇవాళేముగిశాయి. పిళ్ళగారు న్యూఢిల్లీనుంచి గతశుక్రవారం ఇక్కడికి వచ్చారు. పాకిస్థాన్ ప్రధానమంత్రితో ఆయన ఈ వేళసాయంత్రం రెండో మాటు సమావేశంఅయినారు. పాకిస్థాన్ ప్రభుత్వోద్యోగులతోను, ప్రధానమంత్రితోను సంభాషణలు సరసంగానే నడిచాయనీ, న్యూఢిల్లీకి రేపుబయలుదేర పోతాననీ పిళ్ళగారు ప్రకటించారు. ఈ సంభాషణల పర్యవసానంగా ఇండియా-పాకిస్థాన్‌లమధ్య త్వరలోనే వాణిజ్యసమావేశం జరగవచ్చునని తెలుస్తున్నది.

ఆర్థిక, పారిశ్రామిక, వ్యాపార విషయాలు

పరిశ్రమల అభివృద్ధికి ధన సేకరణ పద్ధతి

భారతప్రభుత్వానికి ఐక్యరాజ్యసమితి ఆసియా దూరప్రాచ్య సంఘంవారి సిఫార్సులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: భారతప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి కావలసిన పెట్టుబడిని స్వదేశంలోనే ఎలా సేకరించుకోవచ్చునో ఆ మార్గాలను సూచిస్తూ, ఐక్యరాజ్యసమితి ఆసియా దూరప్రాచ్య కమిషన్‌వారు ఈమధ్య ఒక నివేదిక తయారుచేశారు.

నివేదికలో 8 మార్గాలు సూచించబడ్డాయి. అవి:—ఒకటి, చిన్నచిన్న బాంకులను ఒక దానితో ఒకటి కలిపేసి పెద్దపెద్ద బాంకులుగా తయారుచెయ్యాలి. గ్రామీణ ప్రాంతాలలో శాఖలు ఏర్పాటుచెయ్యాలి.

రెండు, గ్రామప్రజలవద్దవున్న నిధి నిల్వలను సేకరించడానికి ఇంతవరకు తిగినంతప్రయత్నం జరగలేదు. కో ఆపరేటివ్ సంస్థలను ఇంకా వ్యాప్తి చెయ్యాలి.

మూడు, ఇండోనీషియా, ఇండోచైనాలలో మోస్తరుగా తాకట్టు వ్యాపారం నడపడానికి ప్రభుత్వమే స్వయంగా పాటుబడి పెట్టాలి.

నాలుగు, పోస్టాఫీసు సేవింగ్సు బాంకులను అభివృద్ధిచెయ్యాలి.

అయిదు, బాంకులలో డబ్బునిలవ చేసుకొనే అభ్యాసంలేనివాళ్ళు దేశంలో చాలమంది వున్నారు. వీళ్లదగ్గర్నుంచీ డబ్బు సేకరించడానికి వారికిన్చేసే సరతులమీద కొన్ని ప్రత్యేక రకాలైన బాండ్లు, సర్టిఫికెట్లు జారీ చెయ్యవచ్చు.

ఆరు, జమీందారీల రద్దు పూర్తికాని పక్షాన్నయ్యాలి. జమీందార్లకు బాండ్లరూపంలో నే నష్టపరిహారం ఇవ్వాలి; రైతులవద్దనుంచి ప్రత్యేక భూమిపన్ను లద్వారానో లేక జమీందార్ల భూమి తమకు సంక్రమించినందుకనిచెప్పి, మరింకేదైనా పన్నువేసో డబ్బు సేకరించాలి.

ఏడు, చిన్నపరిశ్రమలకూ, కుటీరపరిశ్రమలకూ ఆపరేటివ్ సంస్థల ద్వారాను, వ్యాపారబాంకులద్వారాను పెట్టుబడి పొక్కర్యాలు లభింపజేయాలి.

ఎనిమిది, ప్రభుత్వ అధ్వర్యాన నడిచే పారిశ్రామిక వ్యాపారసంస్థలు ఎక్కువ లాభాలు తియ్యాలి; వీలైతే ప్రజలమీద పన్నులు కూడా పెంచవచ్చు.

యూరప్ రాజ్యాలతో ఇండియా వ్యాపారం

జెనీవా, ఫిబ్రవరి 14: 1950 వ సంవత్సరం మూడోపాదంలో ఇండియాకూ, దక్షిణాఫ్రికాకూ యూరోపీయ దేశాలనుండి ఎగుమతులు బాగా తగ్గిపోయాయనీ, స్టర్లింగు డాలరు మారకంరేటు మార్చిన దగ్గరనుంచి డాలరు ప్రాంత దేశాలతో యూరోపీయ దేశాల వ్యాపారం క్రమేణా పెరగటమూ తక్కిన దేశాలతో తిరగటమును జరిగిందనీ, ఐక్యరాజ్య సమితి ఆర్థిక కమిషన్ తాలూకు పరిశోధనశాఖవారు నేడొక ప్రకటనలో వెల్లడించారు.

కార్మిక వ్యవహార చట్టం

పారిశ్రామిక కార్మిక ప్రతినిధుల సమాలోచనలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 13: కార్మిక వ్యవహార సంబంధముల చట్టము ప్రస్తుతము ఇండియా పార్లమెంటునందు చర్చింపబడుచున్నది. ఈ బిల్లుకు సంబంధించిన కొన్ని ముఖ్య సమస్యలనుగూర్చి చర్చించుటకుగాను పారిశ్రామికుల సలహా కమిటీయనున్నూ కార్మికుల సలహా కమిటీయనున్నూ ఇండియాప్రభుత్వ వ్యాపార శాఖామంత్రిచే నియమింపబడెను. కార్మిక సలహా కమిటీయందు ఇండియను సేనలు (రేడియానియను కాంగ్రెసుతరఫున (1) ఖండూభాయిదేశాయి (2) హరిహరనాథ శాస్త్రి (3) డాక్టరు శ్రీమతి మెయిల్ రాజీ బోన్‌గాన్లున్నూ, హిందూమజ్దూరుసభతరఫున (1) యస్. ఆర్. వాస్వాడా (2) జి. జి. మెహతా (3) జతీన్‌మిత్రగార్లున్నూ నియమింపబడిరి.

పారిశ్రామికులతరఫున యిటీవల పారిశ్రామిక శాఖామంత్రి కొన్ని సమాలోచనమండలులను నియమించెను. అమండలులు తయారుచేసిన నివేదికలను పారిశ్రామికుల కమిటీ విమర్శించి చర్చించును.

కార్మిక వ్యవహారముల చట్టము సెలెక్టు కమిటీచేత సవరింపబడిన పిమ్మట అది పారిశ్రామికులకును, కార్మికులకును యిప్పుడు మొదటికంటె మరింత అసంతృప్తికరముగా నున్నది. మిల్లుఖామందులైన పారిశ్రామికులు ఆక్షేపించేది ఏమనగా, యీచట్టము మూలముగా పరిశ్రమల అభివృద్ధికి భంగముకలుగును. పరిశ్రమల నిర్వహణ సమర్థముగా నుండదు. కార్మికులతో ఉండేటటువంటి వ్యవహార సంబంధములు అధ్వాన్నమగును. పరిశ్రమలయందు ఉత్పత్తిప్రమాణములు క్రమ విధానముల నేర్పరుచుటవల్ల పరిశ్రమాభివృద్ధికి భంగము కలుగును. ఈదేశములోనికి విదేశీయులను రానిచ్చి వారిపెట్టుబడితో యంత్రాగారములను ఏర్పాటుచేసికొన నిచ్చినయెడల కార్మికులతో గావించిన వ్యవహార సంబంధములు విషమించును. అంతేగాక, పరిశ్రమలకు సంబంధించిన ఆ నేకరహస్య వ్యవహారములు వెల్లడి కాగలవు.

ఈవారాంతమందు జరుగనున్న సమావేశములవల్లను సమాలోచనలవల్లను, పార్లమెంటునందు చర్చింపబడుచున్న కార్మిక వ్యవహారముల చట్టమునకు అనేక మార్పులు కలుగవచ్చును.

కొత్త పరిశ్రమల అభివృద్ధి

భారతప్రభుత్వాలోచనలో వున్న శాసనం

("ఆంధ్ర పత్రిక" విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 14: నూతన పరిశ్రమల అభివృద్ధి నిర్ణయచట్టము ఇండియా పార్లమెంటుచే గత రెండు - సంవత్సరములనుండియు పరిశీలింపబడుచున్నది. ఈ చట్టము నుయిప్పుడు గవర్నమెంటు చర్చించి శాసింపదలంచుకున్నదని తెలియుచున్నది. ప్రయివేటు ఆసాములు కొత్తఫ్యాక్టరీలను, పరిశ్రమలను నెలకొల్ప దలంచుకొన్న సందర్భములో ఏ పరిశ్రమలు వృద్ధిపొందుట దేశమున కవసరమో గవర్నమెంటువారు గమనించి, ఆయా పరిశ్రమలను నెలకొల్పుటకు మాత్రమే లైసెన్సులను యివ్వవలెనను పద్ధతిని గవర్నమెంటు అనుసరింప దలంచినట్లుగా తెలియుచున్నది. అట్టి లైసెన్సులను మంజూరు చేయుటకు తగిన అధికారవర్గమును ఏ విధంగా ఏర్పాటుచేయవలెననే విషయము ఇంకా ఆలోచనలోనున్నది. కాని, అందుకు బదులుగా మరొక పద్ధతినికూడా అవలంబింపవచ్చును. ఈ చిత్తుచట్టములో చెప్పబడిన విధముగా పరిశ్రమల పరిపాలక మండలిని (ఇండస్ట్రీసు బోర్డును) ఏర్పాటు చేయుటకు బదులుగా పరిశ్రమలను నెలకొల్పుటకుగాను, ద్రవ్యమును పెట్టుబడి పెట్టుటకు, అనగా మూలధనమును సమకూర్చుటకు వాటాలను జారీచేయు నిమిత్తము గవర్నమెంటువారి అనుమతినియ్యగల అధికారవర్గమును ఏర్పాటుచేయవచ్చును. పెట్టుబడి వాటాలను కంట్రోలుచేసే అధికారవర్గము నేర్పాటు చేయవలెనో, పరిశ్రమల పరిపాలక బోర్డును ఏర్పాటుచేయవలెనో త్వరలోనే నిర్ణయించడమగును.

తూర్పు పాకిస్తానులోని హిందువుల మిల్లులదుర్గతి

కలకత్తా, ఫిబ్రవరి 13: తూర్పు పాకిస్తానులోని అనగా తూర్పు బెంగాలులోని యంత్రాగారములు అనేకము అచటి హిందువులకు చెందినవైయున్నవి. ఈ మిల్లులను నడిపించుటకు కావలసిన ముడిసరకులు, నేలబొగ్గు వగైరా సరిగా సప్లయి అగుటలేదు. నేలబొగ్గు ముడిసరకులు వగైరా పాకిస్తాను గవర్నమెంటుచే కంట్రోలు చేయబడినవి. ఆ కారణంచేత తూర్పు పాకిస్తానులోని మిల్లులను మిల్లు ఖామందులైన హిందువులు ఆడించలేక పని నిలిపివేసిరి. పనిచేయకుండా నిలిపివేసిన యీ మిల్లులను యితర ఖామందులకు దఖలు పరచివేసి అవి పని చేయునట్లుగా ఏర్పాట్లు చేయవలెనని పాకిస్తాను ప్రభుత్వము ఆలోచించుచున్నది. తూర్పు పాకిస్తాను ప్రభుత్వములో అల్పసంఖ్యాక వర్గమువారైన హిందువులతరఫు మంత్రియైన ఏ. యం. మాలికుగారితో పశ్చిమబెంగాలు ప్రభుత్వంలోని అల్పసంఖ్యాకవర్గముల తరఫు మంత్రియైన విశ్వాసుగారు ఈ విషయమై మాట్లాడిరి. మిల్లులను ఆడించుటకు కావలసిన సరకులు మిల్లు ఖామందులకు సప్లయి అగుచున్నవా లేదా అని ముందుగా పరిశీలించి తెలిసికొని అటుపిమ్మట ఆ మిల్లులను యితరులకు వశపరచు విషయమై ఆలోచించవలెనని మాలికుగారికి విశ్వాసుగారు తెలియజేసిరి. మాలికుగారు యీ విషయమై తమ తూర్పు పాకిస్తాను ప్రభుత్వవర్గముతో త్వరలో కలిసి మాట్లాడుటకు నిశ్చయించిరి.

యుద్ధాను దరలు

మదరాసు, ఫిబ్రవరి 14.

బంగారు-వెండి వేటి మర్యాన్నం 1 గంటకు నవరసు 1-కి ఎత్తుడుబొమ్మ సేల్సులాక్కులోనహా రు.77-10-0 పెట్టా బంగారు తులం 114-8-0 మూస బంగారు 113-4-0 పీపువెండి తులం 100-కి (వెండి) 194-0-0 వెండి తులం 1-కి 2-0-0.

పేరుశనగ: (531 పౌ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు పెషీన్ - సేల్సులాక్కులో వహా) కొత్తది కోర హుంటర్ రు. 220-0-0 221-0-0

వేపశనగ నూనె ఎక్సుపెల్లర్ టిలో 3% యస్. యస్. ఎ. రు. 460-0-0

పెంకాయ నూనె (37½ పౌనులు గల డబ్బా) ఒకటికి క్విలాన్ రు. 41-8-9

ఆముదం

500 పౌనులు గల బారువ ఒకటికి "నరసారావుపేట" 535-0-0 540-0-0

పంచదార

"హోసపేట" (2 అందరు) రు. 91-0-3

రాష్ట్రంలో గోగునార పంట

మదరాసు, ఫిబ్రవరి 14: ఈరాష్ట్రములో 1946-47 లో 40405, 1947-48 లో 39668, 1948-49లో 52,415, 1949-50 లో 87,297 యకరములలో భీమునిపట్నం గోగు, కాకి గోగు బొంబాయి జనుము మొదలగు గోగునార రకములను వేయుచున్నారనియు బెంగాల్ గోగునారపంట చాల స్వల్పమని వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. వి. షెట్టి నేడు అసెంబ్లీలో శ్రీ బి. యస్. మూర్తికి తెలిపిరి. క్రితము సంవత్సరములవలెనే 1950లో నాలుగు వ్యవసాయ పరిశోధన కేంద్రములలోనూ, వ్యక్తులకుచెందిన 81 యకరముల లోనూ బెంగాలు, గోగునార సాగుగురించి పరిశోధనజరిగెననీ, పరిశోధన జరిగినచోట రైతులకు విత్తనములు ఉచితముగ ఇచ్చుటయే గాక యకరమునకు రు 20 లు వి రాళముగ ఇచ్చిరనియు, ఇంకా ఈపరిశోధనను సాగించుట గురించి పరిశీలించుచున్నారని కూడ మంత్రిగారు తెలిపిరి.

శ్రీమూర్తి: పరిశోధనలవల్ల ఏమి తేలింది. బెంగాల్ నార పెంచవచ్చునని తేలినదా?

శ్రీ షెట్టి: బెంగాల్ రకమును చాలచోట్ల వేయవచ్చును. కాని గిట్టుబాటు ఎక్కువ అయినందున రైతులు మెస్తా (కాశీగోగు) ను వేయుచున్నారు.

హమీద్ ఖాన్: ఆహారధాన్యమునకు బదులుగ ఎంతభూమి గోగునారకు మారింది తెలిపెదరా?

శ్రీ షెట్టి: అంకెలు సిద్ధముగ లేవు.

కొండజాతుల సలహాసంఘం

మదరాసు, ఫిబ్రవరి 14: ఈ క్రిందిసభ్యులతో ప్రభుత్వము కొండజాతుల సలహాసంఘమును నిర్మించి నేడొక ప్రకటన చేసిరి.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి (అధ్యక్షులు), శ్రీ యల్. యస్. రావు, శ్రీ స్వామి బాలానందమహాదేవ్, పి. కోదండరామయ్య యం. బి., కె. వీరన్న పడాల్ యం. ఎల్. ఎ., శ్రీ బొన్నంగి పోతిరాజు, శ్రీమత్స్యరాజు మత్స్యరాజు, శ్రీ వి. పాత్రో, శ్రీ గెడాల నారాయణ, చోడి మల్లి కొర్లునుడు, శిరసం బొజ్జిదొర, కూరనాగయ్య, పూసెం చిన బుచ్చన్నదొర, శ్రీ వలుక్కన్, చావడి పాపయ్య, జనాబ్ సైపుంటె వీతిల్ షేక్ కోయా తంగిల్.

గౌ॥ రోమువిక్టోరియా గారు

ఆహారశాఖ మంత్రి గౌ॥ రోమువిక్టోరియా గారు 18 తే. శ్రీ పెరుంబుదూరు పోయివచ్చి, 19 తే. చిత్తూరికి, 20 తే. గుంటకలు, బళ్లారి, సాండూరు పోయి, 24 తే. మదరాసు వత్తురు

రేడియో

ఫిబ్రవరి 17 శనివారం

విజయవాడ

ఉ. 7- తెలుగున వా॥ 7-15 ఎం. ఎస్. సుబ్బలక్ష్మి (రి). 7-30 శ్రీ. రాధాకృష్ణమూర్తి 8. ఆంగ్లమున వా॥ 8-15 వి. సూర్యకాంతం వీణ.

మ. 1 చిత్రవాణి (రి). హూమాయూన్. గృహస్థి, దేవదాస్, మీనాక్షిశార్, నర్తకి, పతంగ, వహాలా ఆర్మీ, షహర్ సేదూర్ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గానసుధ (రి). టి. ఆర్. బాలసుబ్రహ్మణ్యం ఎం. రాజగోపాలశర్మ 1-50 తెలుగున వా॥ 4. వనితావాణి కవితానతి పద్మప్రకటనము. కల్లూరి బాలాజీ జానపద గేయం. ఎవరు దాచుంచు పిల్లల మెండితనమునకు తల్లియా ప్రసంగం. మునిమాణిక్యం నరసింహారావు. నూతన వంటకములు ప్రసంగం.

సా. 5-30 శ్రీ. రాధాకృష్ణమూర్తి హిందూస్తానీ గాత్ర సంగీతం 6 ఆంగ్లమున వా॥ 6-10 హిందీలో వా॥ 6-20 స్థానిక ప్రకటనలు వాతావరణము. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. పెరటి సేద్యము. దోస ప్రసంగం. చింత కోరికలతో. పుటపర్తిగేయము. విశేషలేమిటి ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం. సినిమా సంగీతం (రి). మొదటిరాత్రి. గృహప్రవేశం. ఏకోదీక్షిత్. 7-30 శ్రోతల ఉత్తరాలకి జవాబులు 7-45 చిత్రనాయిక రూపకము. 9 ఆంగ్లమున వా॥ 9-15 మద్రాసు వలె. 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ. 7 స్వాగతము 7-30 ఎ. ఎస్. కృష్ణమూర్తి 8 ఆంధ్రగీతము. 1నుహిలామంగళి. దారిదొలిచికొంటిని త్యాగరాజకీర్తన సంసార తాపత్రయం తనకు శోభనట్లు ప్రసంగం. కొమ్మూరి పద్మావతిదేవి క్లారినెట్ వాద్యము. వార్తా సమీక్ష 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 పిలిం సంగీతం (రి). 2-10 (బి) వలె. 2-15 ఎం. నాగ సుబ్రహ్మణ్యం 2-45 కథనం (రి). 4. (బి) వలె.

సా. 5-30 ఎ. ఎస్. అనంతగోపాలన్ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 ఎస్. లలిత 7 గీతమంజరి. (రి). 7-30 తమిళమున వలపబిత్త సమీక్ష 7-45 పైనాపిల్ టి. పొదయ్య వయోలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 మద్రాసు పట్టణ అభివృద్ధి ప్రణాళికలు ఆంగ్లమున ప్రసంగం 9-30 (బి) వలె. 10 పాశ్చాత్య సంగీతం (రి). 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ. 7. తెలుగున వా॥ 7-15 అలపేలు మంగాళ (రి) 7-30 బాలానందం నిర్వహణ వ్యాపార కాశేశ్వరి. రారంగోడు. అక్కయ్యకబుర్లు బంగారువేడి నాటక. మీకొక పాటకథ. మీకథలు. కబుర్లు బాబునింగ 8 (ఎ) వలె.

మ. 1 గీతమాలిక (రి). 1-30 (ఎ) వలె. 1-40 పిలింసంగీతం (రి). 1-50 తెలుగున వా॥ 2 వేణువు. నిలయ విద్యాసంగీతం 2-15 పిల్లల కార్యక్రమం తమిళమున 4 పిల్లలకార్యక్రమం ఆంగ్లమున 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా. 5-30 (ఎ) వలె. 6-20 సాయం సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం పెరటి సేద్యము దోస. ప్రసంగం చింతకోరికలతో పుటపర్తి గేయము. విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం సినిమా సంగీతం (రి). మొదటిరాత్రి. గృహప్రవేశం. ఏకోదీక్షిత్. 7-30 చలనచిత్ర సమీక్ష వి. అలపేలు 7-45 (ఎ) వలె. 9-30 ప్రహ్లాదభక్త విజయం. 9-45 సుధా అర్కెస్ట్రా. 10 పోలీసు పెరేడ్ రేడియో రిపోర్టు ఆంగ్లమున 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ. 7 తెలుగున వా॥ 7-15 హిందీలో వా॥ కార్యక్రమ సమీక్ష 7-20 వయోలిన్ పార్థసారథి. సుబ్బలక్ష్మి. 8. త్రివరసుందరి 8 ఆంగ్లమున వా॥ శాస్త్రీయ సంగీతం ఎం. వి. శాస్త్రి. 8-30 [illegible] కాంతారంజన్ 8-45 దాద్రా మజల్ [illegible]

మ. 12-30 రామ రహీమ్ (రి). [illegible] ఆరిఫాన్ 1-10 రాగసుందరి (రి). 1-30 ఆంగ్లమున వా॥ 1-40 వాద్యసమ్మేళనము (రి) 1-50 [illegible] వా॥.

సా. 5-30 తన్నదమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 ఎ. ఎస్. ప్రసన్నాంబ 6-45 గ్రామసీమ భక్తిగీతములు 7 తెలుగున వా॥ 7-15 హరికథ కాలక్షేపం విశేషాలు వాతావరణము 8-15 ఉర్దూలో ప్రసంగం 8-30 గీత్ మజల్ కాంతారంజన్ 8-40 ఖయాల్ రజన్ ఎం. వి. శాస్త్రి 9 అం. వా. 9-15 హిందీలో వా॥ 9-30 దాద్రా మజల్ మామూద్‌బేగ్ 9-45 గీత్ రజన్ కాంతారంజన్ 9-55 సారంగి కమాం హుస్సేన్‌ఖాన్ 10-5 ఖయాల్ ఎం. వి. శాస్త్రి 10-15 ముగింపు.

గుంటూరు జిల్లాబోర్డు

తెనాలి, ఫిబ్రవరి 18: నిన్న సాయంకాలం గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము శ్రీ ఆలపాటి వెంకటరామయ్యగారి అధ్యక్షతను జరిగినది. ప్రస్తుతం గుంటూరు జిల్లాబోర్డుకు కొల్లూరు, పేమూరు నియోజకవర్గంలో హరిజనస్థానం ఖాళీ నున్నందున సదరు స్థానమునకు కాంగ్రెసు అభ్యర్థులనుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అనంతవరం కాపురస్తుడు శ్రీ మేడికొండ మల్లిఖార్జునరావును కాంగ్రెసు అభ్యర్థిగా తాలూకాకాంగ్రెసువారి సూచనల ననుసరించి నియమించుచూ తీర్మానించిరి. మిగతా అభ్యర్థులు ఉపసంహరించుకొనిరి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నార్త్ ఈస్ట్ లైనుమీద కడవకుదురు వేటపాలెము మధ్య 205/21-22 మైలువద్ద ఒక క్రొత్తబ్రిడ్జిని నిర్మించుటకు సీలువేసిన టెండర్లు.

పైపనికి సీలువేసిన టెండర్లు

మద్రాసు, పార్కు టౌనులోని ఎం. & ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీరుగారి ఆఫీసులో 1951-వ సం॥ ఫిబ్రవరి 27-వ తేది మంగళవారము పగలు 12 గంటలవరకు అందజేయలాగున వారిచే కోరబడుచున్నవి.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. సెట్టు 1-కి పదిరూపాయలు వంతున చెల్లించి సదరు ఫారములు చీఫ్ యింజనీరు గారినుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు.

ఈ రైల్వే సైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుకు ధరావతు సొమ్ముక్రింద రు 1,000/-లు చెల్లించి సదరు రశీదును టెండర్లతో జతపరిచి పంపవలెను.

టెండరు ఫారములు 1951-వ సం॥ ఫిబ్రవరి 26-వ తేది సోమవారము మధ్యాహ్నము 3 గంటలవరకు జారీచేయబడును.

ఈ కంట్రాక్టు పనియొక్క సుమారు విలువ రు 47,000/-లు.

తక్కువ టెండరును గాని మరియే టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత చీఫ్ యింజనీరుగారికి లేదు.



త్రిమూర్తి వారి
కాకినాడ రాజులు

కుమారి...లక్ష్మీరాజ్యం...జగ్గో...కనకం.
గౌరీనాథశాస్త్రి..సి.యస్.ఆర్..శ్రీరామమూర్తి
రంగారావు..ఆర్.కె.రావు..తంగర..

అసోసియేట్సు...ఎస్.ఎస్.రాజన్...నండూరి సమ్మాళ్వార్
అట్టు..గొడుగాంకర్...కెమెరా ...పి.యల్.రాయ్...
సౌండ్...టి.ఆర్.రామచంద్రన్..స్టూడియో...నెప్ట్యూన్

కథాకల్పన
కవిసామ్రాట్
విశ్వనాథ సత్యనారాయణ

డిస్ట్రిబ్యూటర్సు..... సరస్వతీటాకీస్ లిమిటెడ్... బెజవాడ...గుంటూరు